ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తిరుపతి
జిల్లా వార్తలు
శనివారం 24 ఆగస్టు 2024

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



స్వామి దయతోనే యాక్టరయ్యా!

'చదువుకునే రోజుల్లో సినిమాలు చూసి యాక్టర్‌ని చేయి అని సరదాగా దణ్ణం పెట్టుకుని అడిగితే వేంకటేశ్వరస్వామి నిజంగానే నన్ను నటిని చేసేశాడు. నిజానికి స్వామిని కోరుకోవాల్సిన అవసరం కూడా లేదు. వచ్చి దర్శనం చేసుకుంటే చాలు మన మనసులో ఉన్న ఏ కోరికైనా ఇట్టే తీర్చేసే దేవుడాయన'......తిరుమల వెంకన్నపై బిగ్‌బాస్-4 బ్యూటీ, లంబసింగి చిత్ర హీరోయిన్ దివికి వున్న భక్తి ప్రపత్తులివి. శ్రీవారి దర్శనానికి తరచూ వచ్చే అచ్చ తెలుగు నటి అయిన దివి స్వామివారి దర్శనంతో తన జీవితం మొత్తం మారిపోయిందంటున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

తెలుగులో పెద్ద యాక్టర్స్‌తో నటించాలనుంది

బిగ్‌బాస్ ద్వారా 50 శాతం మంచి పేరు వస్తే, మెగా స్టార్ చిరంజీవి ప్రోత్సాహంతో ఇంకో 50 శాతం అవకాశాలు వస్తున్నాయి. ఇప్పటికే చిరంజీవి, అల్లు అర్జున్, బాలయ్య, మహేష్‌బాబుతో నటించా. ఇంకా పెద్ద యాక్టర్లతో నటించాలనుంది. తమిళ, కన్నడ పరిశ్రమల్లో కూడా మంచి అవకాశాలు వస్తున్నాయి.అయితే నా మనసుకు నచ్చి పాత్రల్లోనే నటిస్తున్నా.

పుష్ప చూసి నేనెందుకు లేననుకున్నా

పుష్ప చూసినప్పుడు ఈ సినిమాలో కదా నేను ఉండాలి అనుకున్నా. వెంటనే పుష్ప-2లో నటించే అవకాశం వచ్చింది. ఇది కచ్చితంగా స్వామి లీలే. పుష్ప-2లో జర్నలిస్ట్ రోల్ చేశా. ఇప్పటికే ట్రైలర్ ద్వారా నాకు మంచి కామెంట్స్ వచ్చాయి. ఆ సినిమా విడుదల కోసం అందరితో పాటు నేనూ వెయిటింగ్.అలాగే బాలయ్యతో బాబీ దర్శకత్వంలో వస్తున్న సినిమాలో, బాబీడియోల్‌తో గోపీచంద్ రూపొందిస్తున్న సినిమాలో మంచి రోల్స్ లభించాయి. త్వరలో హాట్‌స్టార్‌లో 'హరికథ' అనే వెబ్ సీరిస్ ద్వారా వస్తున్నా. 'లంబసింగి' చిత్రం తర్వాత సోలో క్యారెక్టర్లు చాలా వస్తున్నాయి. స్వామి బ్లెసింగ్స్‌తో మంచి మంచి పాత్రలొస్తున్నాయి.

ఆరవ తరగతిలో ఉన్నప్పుడు మొదటిసారి వచ్చా

నేను ఆరో తరగతి చదువుతున్నప్పుడు మొదటిసారి ఫ్యామిలీతో తిరుమలకు వచ్చా. స్వామిని దర్శించుకున్నప్పుడు చెప్పలేని సంతోషం కలిగింది.అప్పుడే నిర్ణయించుకున్నా. ఏడాదికి ఓసారైనా తిరుమలకు రావాలని. ఆ స్టేజ్ నుంచి ఇప్పుడు నెలకోసారి కచ్చితంగా రావాలనే వరకూ వెళ్లిపోయా. కాలేజీ రోజుల్లో సినిమాల్లో యాక్టర్లను చూసి నేను యాక్టర్ కావాలని కోరుకుంటే స్వామి నిజంగానే చేసేశాడు. ఇక్కడికి వచ్చి వెళితే చాలాచాలా పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. మనకు కావాల్సినవన్నీ జరిగిపోతాయ్. అలా నిలబడి వెళ్లిపోతే చాలు మంచి జరుగుతుంది. ముఖ్యంగా వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలోనూ భక్తి ఉండాలి. అప్పుడే మనం సంతోషంగా, సేఫ్‌గా ఉంటాం. అందుకే కుటుంబ సభ్యులతోనే కాకుండా నా స్నేహితులు, బంధువులతో కుదిరినప్పుడల్లా తిరుమలకు వచ్చేస్తుంటా.

హాలీవుడ్‌లో నటించాలన్నదే నా డ్రీమ్

తెలుగులో మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు హాలీవుడ్‌లో నటించాలన్నది నా కల. కెరీర్ మొదట్లోనే మైక్రోసాఫ్ట్ యాడ్‌లో నటించా. అస్కార్ విన్నర్ రాబర్ట్ రిచర్డ్‌తో నటించా. అలాగే ఇటలీలో 'ది ఈక్వలైజర్3'కి ఆడిషన్ ఇచ్చా. ఎప్పటికైనా హాలీవుడ్‌లో నటించాలని వుంది.

పండగలా గ్రామసభలు

ఎట్టకేలకూ ప్రాధాన్యత దక్కడంతో సర్పంచులు, ఎంపీటీసీల సంబరం



పాకాల మండలం కె.వడ్డేపల్లె సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నాని



ఓజిలిలో వైసీపీ ఉప సర్పంచ్, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం

తిరుపతి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలు, ఉపాధి హామీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన గ్రామసభలు జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగాయి. మెజారిటీ సభలకు వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికైన మూడున్నరేళ్ల తర్వాత ఎట్టకేలకు గ్రామ సభల వేదికలపై తమకు ప్రాధాన్యత, గుర్తింపు దక్కడంతో సర్పంచులు, ఎంపీటీసీల సంబరానికి పట్టపగ్గాల్లేకుండా పోయాయి. ఇన్నాళ్లూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమపథకాల లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లదే కీలక పాత్రగా వుండేది. దీంతో గ్రామీణ ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే గ్రామసభల నిర్వహణకు శ్రీకారం చుట్టడం, గ్రామస్తులంతా కలసి అభివృద్ధి పనులకు తీర్మానాలు చేసే అవకాశం కల్పించింది. శుక్రవారం జరిగిన గ్రామసభల్లో సర్పంచులు, ఎంపీటీసీల ప్రాధాన్యత కొట్టొచ్చినట్టు కనిపించింది. దీనికి తోడు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా రావడం, అంతా కలసికట్టుగా చర్చించి అభివృద్ధి పనులపై నిర్ణయం తీసుకోవడం గ్రామాల్లో కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టినట్టయింది.



ఎంతో ప్రయోజనకరం

గ్రామసభల నిర్వహణ ఎంతో ప్రయోజకరం. ఇన్నాళ్లూ వైసీపీ సర్పంచుగా వున్నా గ్రామంలో సమస్యలు పరిష్కరించే అవకాశం లభించలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏ గ్రామంలో సమస్యలను అక్కడికక్కడే చర్చించి పరిష్కారానికి అంచనాలు రూపొందించడం అభినందనీయం.

- నాగమణి, బసవయ్యపాళెం సర్పంచు,తొట్టంబేడు మండలం

సత్యవేడు, ఓజిలి మండలాల్లో వైసీపీ తీరుతో రద్దు

సత్యవేడు మండలం చెరివి గ్రామసభను వైసీపీ ఎంపీటీసీ రామయ్య అడ్డుకున్నారు. తనకు సమాచారం ఇవ్వకుండా సభ ఎలా పెట్టారని కార్యదర్శి ప్రకాష్‌పై విరుచుకుపడ్డారు. కార్యదర్శి చేత మినిట్స్ రాయించి మరీ సభను రద్దు చేయించారు. ఓజిలి మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో టీడీపీ, వైసీపీ వర్గీయుల నడుమ వాగ్వాదం తలెత్తి సభ అర్ధాంతరంగా నిలిచిపోయింది. టీడీపీ నాయకులు తాగునీటి సమస్యను ప్రస్తావించడంతో వైసీపీకి చెందిన ఉప సర్పంచ్ సుబ్బారావు వాదులాటకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కోట మండలం చెందోడు గ్రామసభలో ఉపాధి హామీ కూలీలు తమ పేర్లు తొలగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.కోట సచివాలయంలో పంచాయతీ దుకాణాల వేలానికి సంబంధించి టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదాలు,తోపులాటలు చోటుచేసుకున్నాయి.

మెజారిటీ గ్రామసభలకు వైసీపీ ప్రజాప్రతినిధులు

జిల్లావ్యాప్తంగా మెజారిటీ గ్రామసభలకు వైసీపీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఉదాహరణకు నాయుడుపేట మండలం తిమ్మాజీ కండ్రిగ గ్రామసభకు వైసీపీ సర్పంచ్ నల్లారి ప్రకాశం హాజరయ్యారు. ఇతర పార్టీల నాయకులూ పాల్గొన్నారు. రూ. 10 లక్షలు మంజూరు కాగా అందులో రూ. 5 లక్షలకు సీసీ రోడ్లు, రూ.5లక్షలకు డ్రైనేజీ కాలువలు నిర్మించేలా ప్రతిపాదనలు ఏకగ్రీవంగా చేశారు. సభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అందరినీ ఒకచోట చేర్చి మంజూరైన నిధుల గురించి తెలియజేసి చర్చించాక నిర్ణయాలు తీసుకోవడం చాలా బాగుందన్నారు.తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం గ్రామసభకు వైసీపీ సర్పంచ్ నాగమణితో పాటు ఆ పార్టీ కార్యకర్తలు వచ్చారు. సభ నిర్వహణ తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏర్పేడు గ్రామసభకు వైసీపీ నేత, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య పాల్గొన్నారు.కలెక్టర్ వెంకటేశ్వర్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్న నారాయణవనం గ్రామసభకు వైసీపీ నేతలు గైర్హాజరైనప్పటికీ ఆ పార్టీ కార్యకర్తలు మాత్రం ఉత్సాహంగా తరలివచ్చారు. గ్రామసభ రోజే ఓజిలి మండలం చిల్లమానుచేను వైసీపీ సర్పంచ్ సాయిరామ్ పార్టీకి రాజీనామా చేశారు.

శ్రీకాళహస్తి కళాకారుడికి అరుదైన అవకాశం



గురు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 23: శ్రీకాళహస్తికి చెందిన కలంకారీ కళాకారుడు,శిల్పగురు అవార్డు గ్రహీత గురు శ్రీనివాసులుకు అరుదైన అవకాశం లభించింది. ప్యారిస్‌లో పారా ఒలంపిక్స్ ముగింపు సంబరాల్లో ఆయన పాల్గొనున్నారు. అక్కడ కలంకారీ ప్రదర్శనకు భారత ప్రభుత్వం తరపున ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 5 నుంచి 9వ తేదీ వరకు ప్యారిస్‌లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పారు.

రుయాలో జూడాల నిరసన తాత్కాలిక వాయిదా

● స్విమ్స్‌లో కొనసాగింపు



నిరసన శిబిరంలో జూనియర్ డాక్టర్లు

తిరుపతి(వైద్యం), ఆగస్టు 23: కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాలలో జూనియర్ డాక్టరుపై జరిగిన హత్యాచారంపై రెండువారాల్లో నివేదికలు అందించాలని, బాధ్యులను శిక్షిస్తామని సుప్రీంకోర్టు చెప్పడంతో దేశ వ్యాప్తంగా పది రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు (జూడాలు) కొంత శాంతించారు. ఇందులో భాగంగా రుయాస్పత్రిలో చేపట్టిన నిరసన కార్యక్రమాలను శుక్రవారం తాత్కాలికంగా ఆపారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ సభ్యులు డాక్టర్ అమీరున్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుపై నమ్మకం ఉందని, రెండు వారాలపాటు నిరసనను నిలిపి వేస్తున్నామన్నారు. ఆ తర్వాత పరిణామాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. కాగా, స్విమ్స్‌లో మాత్రం ఆర్‌డీఎస్ఏ ఆధ్వర్యంలో శుక్రవారం కూడా నిరసనను కొనసాగించారు. ఈ నిరసన కార్యక్రమం ప్రధానంగా స్విమ్స్‌లో డాక్టర్లకు సంబంధించిన రక్షణ, వసతుల కల్పనకు సంబంధించి కొనసాగింది. ఆర్‌డీఎస్ఏ నేతలు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన మాటపై తమకు నమ్మకం ఉందని చెప్పారు.అయితే కోల్‌కతాలో ప్రభుత్వం మాత్రం నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తూనే ఉండటంతో.. మరింత స్పష్టత వచ్చే వరకు నిరసన కొనసాగిస్తామని తెలిపారు.



10 కిలోల గంజాయి పట్టివేత

తడ, ఆగస్టు 23:తడ మండలంలోని సరిహద్దు చెక్‌పోస్టు బీవీపాలెం వద్ద శుక్రవారం తెల్లవారుజామున 10 కిలోల గంజాయి పట్టుబడింది.నెల్లూరు నుంచి చెన్నైకి తమిళనాడు బస్సులో గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని సెబ్ అధికారులు, పోలీసులు పట్టుకున్నారు.వీరిని తమిళనాడుకు చెందిన కుమార్ నరేష్, వెట్టిప్పన్ రాజదురై, గోపి రంజిత్ కుమార్‌గా గుర్తించి విచారించారు. వైజాగ్ నుంచి రైల్లో నెల్లూరు దాకా వేరే వ్యక్తులు తెచ్చివ్వగా నెల్లూరు నుంచి తాము తీసుకొస్తున్నట్లు వారు చెప్పారు.

సీఎంఏ ఫలితాల్లో ప్రతిభ

మాస్టర్ మైండ్స్ విద్యార్థినికి ఫస్ట్ ర్యాంక్



కె.తేజస్విని - వై.వర్షితరెడ్డి - చందన

తిరుపతి(విద్య), ఆగస్టు 23: తిరుపతి మాస్టర్ మైండ్స్ విద్యార్థులు సీఎంఏ ఫలితాల్లో జాతీయ స్థాయి ప్రథమ ర్యాంకుతోపాటు 19, 34 ర్యాంకులు సాధించి రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారని అడ్మిన్ ప్రిన్సిపాల్ టి. ప్రసాద్‌రావు తెలిపారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థిని కె.తేజస్విని ఆలిండియా మొదటి ర్యాంకు సాధించారన్నారు. వై.వర్షితరెడ్డి ఆలిండియా 19వ ర్యాంకు, చందనకు 34వ ర్యాంకు వచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను అడ్మిన్ ప్రిన్సిపాల్ అభినందించారు.

ఎనిమిదిమంది 'ఎర్ర' స్మగ్లర్ల అరెస్టు

● 33 దుంగలు, కారు స్వాధీనం

మంగళం, ఆగస్టు 23: అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో శుక్రవారం టాస్క్‌ఫోర్సు పోలీసులు 8మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి 33 దుంగలను, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు.గురువారం రెండు బృందాలు అన్నమయ్య జిల్లా బాలపల్లి, భాకరాపేట అటవీప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించారు.ఆర్ఎస్ఐ కె.అల్లీబాషా బృందం స్థానిక అటవీఅధికారులతో కలిసి శుక్రవారం ఉదయం రాజంపేట డివిజన్ బాలపల్లి బీట్ పరిధిలో దాట్లు సమీపానికి చేరుకోగా కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకెళుతూ కనిపించారు.వీరిలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారు.. తమిళనాడు కళ్లకురిచి జిల్లాకు చెందిన చంద్రశేఖర్(22), శంకర్(29), వెంగటేశన్(34), ఎంజీఆర్(46), లక్ష్మణన్(57), సెల్వరసు(21)గా గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి 25ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆర్ఎస్ఐ కేవీఎస్ లింగాధర్ బృందం చంద్రగిరివైపు అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టింది. కల్యాణిడ్యాం నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేశారు. భాకరాపేట రేంజి, నాగపట్ల సెక్షన్ పరిధిలోని నరసింగాపురం రైల్వే బ్రిడ్జి కింద కొందరు కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు.పట్టుకునే ప్రయత్నం చేయగా కారులో వెళ్లిపోయారు. లింగాధర్ టీం బైక్‌లపై వెంటాడి చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అడ్డుకుని కారులోని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వాహనంలోని ఏడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రైల్వే బ్రిడ్జి కింద వారు వదలి వెళ్లిన మరో ఎర్రచందనం దుంగను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరినీ తమిళనాడు తిరువణ్ణామలై జిల్లాకు చెందిన హరిస్టాటిల్ రవి(30), రంజిత్ చిన్న పయ్యాన్(30)గా గుర్తించారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, సీఐ సురేష్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

వివాహమైన 13 రోజులకే..

● గుండెపోటుతో యువకుడి మృతి
● అలిపిరి నడకమార్గంలో ఘటన



నరేష్ (ఫైల్ ఫొటో)

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వివాహమైన 13 రోజులకే ఓ యువకుడు అలిపిరి కాలినడక మార్గంలో గుండెపోటుతో మృతిచెందాడు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. తమిళనాడులోని తిరుత్తణికి సమీపంలో ఉన్న కీసలంకు చెందిన నరేష్(32) బెంగళూరులో స్థిరపడ్డాడు. అక్కడి వైట్‌ఫీల్డ్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈనెల 11వ తేదీన స్వాతి అనే యువతితో వివాహమైంది. ఈక్రమంలో తిరుమలేశుడి ఆశీస్సుల కోసం భార్యతోపాటు తన తల్లిదండ్రులు, అత్తమామలు ఇలా దాదాపు 20 మంది కుటుంబీకులతో శుక్రవారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులందరినీ వాహనాల్లోనే తిరుమలకు వెళ్లమని చెప్పాడు. తాను మాత్రం మొక్కు ఉందని అత్త కుమారుడితో కలిసి మధ్యాహ్నం 12.30 గంటలకు అలిపిరి నుంచి కాలినడక ప్రారంభించాడు. అప్పటివరకు బాగానే ఉన్న నరేష్. 2,300 మెట్టు వద్దకొచ్చేసరికి ఛాతీ పట్టుకుని కుప్పకూలిపోయాడు. పక్కనే ఉన్న బంధువు, భక్తులు పైకి లేపే ప్రయత్నం చేశారు. మరోవైపు అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి తిరుపతిలోని రుయాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నరేష్ మృతి చెందాడు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియడంతో వారంతా శోకసంద్రంలో మునిగిపోయారు.

బహిరంగ వేలం ప్రకటన

శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్, తిరుపతి జిల్లా వారి నోట్ ఉత్తర్వుల Roc. నెం.సి/33/2024 తేది: 21-08-2024 తిరుపతి జిల్లాలోని మండల స్టాక్‌పాయింట్స్ నందు స్వాధీనపరుచుకుని నిల్వచేయబడియున్న
1. వినియోగానికి అనువుగా వున్నవి: 1407.26 క్వింటాల్స్ సుమారుగా మరియు
2. వినియోగానికి అనువుగా లేనివి: 678.71 క్వింటాల్స్ మొత్తం వెరశి సుమారుగా 2085.97 క్వింటాల్స్ సీజు చేయబడి స్వాధీనపరుచుకున్న బియ్యంనకు సంబంధించిన బహిరంగ వేలం వేయుటకు నిర్దేశించిన ప్రకారం ఈ క్రింద తెలుపబడిన మండల స్థాయి గోదాముల నందు గల బియ్యం వివరములు.

సీజు చేయబడిన బియ్యం నిల్వలు ఉన్న బియ్యం స్టాక్‌పాయింట్స్
1. పుత్తూరు 2. తిరుపతి 3. శ్రీకాళహస్తి 4. గూడూరు 5. నాయుడుపేట
6. సూళ్ళూరుపేట 7. వెంకటగిరి 8. వాకాడు.

నిబంధనలు:
1) బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు ముందుగా ధరావత్తు రూ॥ లక్షరూపాయలు (రూ॥ 1,00,000/-) డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో 'జిల్లా పౌరసరఫరాల అధికారి, తిరుపతి' వారి పేరిట చెల్లించి తేదీ 28-08-2024 సాయంత్రం 5.00 గంటల లోపు అప్లికేషన్ మరియు నిబంధనలు పొందవలెను.
2) ఈ బహిరంగ వేలం అనేది శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్, తిరుపతి వారి తుది నిర్ణయానికి లోబడి ఉండును.
వేలం జరుగు ప్రదేశం: జిల్లా సంయుక్త కలెక్టర్ వారి కార్యాలయం, తిరుపతి, తిరుపతి జిల్లా.
తేది: 30-08-2024, సమయం: ఉదయం 11.00లకు
వివరాలకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని సంప్రదించవలెను: 8490737878

సం/- సంయుక్త కలెక్టర్ తరుపున, తిరుపతి జిల్లా.

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అసెట్ రికవరీ బ్రాంచ్
#249/3RT, మొదటి అంతస్తు, SR నగర్ మెయిన్ రోడ్ హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) క్రింద ప్రొవిజన్‌ను చూడగలరు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్‌చేయబడినట్టి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయ/వాస్తవిక స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావలసిన దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుటకు, దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమి ఉంటే అదే" మరియు "ఏది అక్కడ ఉందో అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయని ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి:

1 ఋణగ్రహీతలు/న్యాయ వారసుల పేరు మరియు చిరునామా : 1) M/s శ్రీ గీతాంజలి కన్‌స్ట్రక్షన్స్ ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీ మాండ్యం విశ్వేశ్వర రెడ్డి, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 301, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038, భాగస్వాములు/తనఖాదారులు/హామీదారులు: 2. శ్రీ మాండ్యం విశ్వేశ్వర రెడ్డి, తండ్రి: స్వర్గీయ ఎం. రోశిరెడ్డి, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 301, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038 3. శ్రీ మాండ్యం వంశీకృష్ణ, తండ్రి: మాండ్యం విశ్వేశ్వర రెడ్డి, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 301, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038
సెక్యూర్డ్ ఋణం రికవరీ కొరకు స్థిర సెక్యూర్డ్ ఆస్తి విక్రయం తేది: 21.08.2024 నాటికి రూ.13,53,54,862.48 పైసలు. మరియు ఇతర వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

విక్రయించబోయే సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

ఆస్తి వివరణ: ఆస్తి నం. 1: శ్రీ మాండ్యం విశ్వేశ్వర రెడ్డి, తండ్రి స్వర్గీయ ఎం. రోశిరెడ్డికు చెందిన చిత్తూరు జిల్లా, తిరుపతి గ్రామీణ మండలం, ధనలక్ష్మి నగర్, ఆర్.సి.రోడ్ సమీపాన, తిరుపతి - 2 రిజిస్ట్రార్ కార్యాలయ పశ్చిమం వైపు, కలశం భవనం సమీపాన, డి.నం. 5-117, ఎస్.నం. 142/ఎ15 వద్ద 2266.67 చ.గ.ల విస్తీర్ణ ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: 20' రోడ్, పశ్చిమం: సర్వే నం. 142/ఎ13 మరియు 142/ఎ14 లో స్థలాలు, ఉత్తరం : ఎం.విశ్వేశ్వర రెడ్డి మరియు ఇతరులకు విక్రయించిన స్థలం, దక్షిణం: ఎం. విశ్వేశ్వర రెడ్డికు విక్రయించిన స్థలం.
రిజర్వు ధర : రూ. 5,85,22,500/- బయానా : రూ. 58,52,250/- బిడ్ పెరుగుదల రూ. 5,85,225/-

ఆస్తి నం. 2: శ్రీ మాండ్యం విశ్వేశ్వర రెడ్డి, తండ్రి స్వర్గీయ ఎం. రోశిరెడ్డికు చెందిన చిత్తూరు జిల్లా, తిరుపతి గ్రామీణ మండలం, ధనలక్ష్మి నగర్, ఆర్.సి.రోడ్ సమీపాన, తిరుపతి - 2 రిజిస్ట్రార్ కార్యాలయ పశ్చిమం వైపు, కలశం భవనం సమీపాన, డి.నం. 5-117, ఎస్.నం. 142/ఎ15 వద్ద 2839.86 చ.గ.ల విస్తీర్ణ ఖాళీ స్థలం. సరిహద్దులు: ఉత్తరం : ఎం.విశ్వేశ్వర రెడ్డి మరియు ఇతరులకు విక్రయించిన స్థలం, దక్షిణం: 20' రోడ్, తూర్పు: 20' రోడ్, పశ్చిమం: సర్వే నం. 142/ఎ13 మరియు 142/ఎ14 లో స్థలాలు.
రిజర్వు ధర : రూ. 7,81,67,275/- బయానా : రూ. 78,16,728/- బిడ్ పెరుగుదల రూ. 7,81,673/-

2 ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) M/s M V R ఇన్‌ఫ్రా ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీమతి మాండ్యం మంజుల, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 302, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038 మేనేజింగ్ పార్టనర్ సహిత సహ బాధ్యతాదారు: 2. శ్రీమతి మాండ్యం మంజుల, భర్త ఎం. విశ్వేశ్వర రెడ్డి, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 301, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038. భాగస్వామి సహిత సహ బాధ్యతాదారు: 3. శ్రీ మాండ్యం కీర్తి రెడ్డి, తండ్రి శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 301, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038 సహ బాధ్యతాదారు సహిత తనఖాదారు: 4. శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, తండ్రి స్వర్గీయ శ్రీ ఎం. రోశిరెడ్డి, ఇ.నం. 8-3-169/109, ఫ్లాట్ నం. 301, శ్రీ నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038 5. శ్రీమతి ఎం. చంద్రకళ, భర్త: ఎం. ప్రభాకర రెడ్డి, పన్నీరు కాల్వ గ్రామం, తూకివాకం పోస్ట్, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517520. 6. శ్రీమతి ఎం. మంగమ్మ, భర్త: ఎం. రామానంద రెడ్డి, పన్నీరు కాల్వ గ్రామం, తూకివాకం పోస్ట్, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517520. 7. శ్రీ ఎం. ప్రభాకరరెడ్డి, తండ్రి : ఎం. రామానంద రెడ్డి, పన్నీరు కాల్వ గ్రామం, తూకివాకం పోస్ట్, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517520.
విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తులను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ ఋణం: తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతో 21.08.2024 నాటికి రూ.9,84,94,938.38 పైసలు.

విక్రయ సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

ఆస్తి నం. 1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యూసుఫ్‌గూడ, సిద్ధార్థనగర్, దత్తాత్రేయ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద నం. 8-3-169/109 గల ఆవరణలో ఇ.నం. 8-3-169/109/301, శ్రీ నిలయం, 3వ అంతస్తు, ఫ్లాట్ నం. 301 వద్ద 1100 చ.అ.ల బిల్టప్ ఏరియాతో శ్రీ మాండ్యం విశ్వేశ్వరరెడ్డి, తండ్రి స్వర్గీయ ఎం. రోశిరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నివాసిత ఫ్లాట్. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు : లాబీ, మెట్లు & ఫ్లాట్ నం. 302, పశ్చిమం: ఖాళీ.
రిజర్వు ధర : రూ. 50,63,025/- బయానా : రూ. 5,06,303/- బిడ్ పెరుగుదల: రూ. 50,631/-

ఆస్తి నం. 2: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యూసుఫ్‌గూడ, సిద్ధార్థనగర్, దత్తాత్రేయ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద నం. 8-3-169/109 గల శ్రీ నిలయం, 3వ అంతస్తు, ఫ్లాట్ నం. 302 వద్ద 700 చ.అ.ల బిల్టప్ ఏరియాతో శ్రీమతి మాండ్యం మంజుల, భర్త: విశ్వేశ్వరరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నివాసిత ఫ్లాట్. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు : ఖాళీ, పశ్చిమం: మెట్లు & కారిడార్.
రిజర్వు ధర : రూ. 32,21,925/- బయానా : రూ. 3,22,193/- బిడ్ పెరుగుదల: రూ. 32,220/-

ఆస్తి నం. 3: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, మార్క్ అపార్ట్‌మెంట్ సమీపాన, కుత్రమంగళం రోడ్ సమీపాన, తూకివాకం గ్రామ పరిధులు, సర్వే నం. 184/ఎ2, 184/బి2, 186/4 వద్ద గల 822.80 చ.గ.ల విస్తీర్ణం శ్రీమతి ఎం. చంద్రకళ, భర్త: ఎం. ప్రభాకర రెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం : చెంగారెడ్డి భూమి, దక్షిణం : రోడ్, తూర్పు : రోశిరెడ్డి భూమి, పశ్చిమం: సుబ్బిరామిరెడ్డి భూమి.
రిజర్వు ధర : రూ. 56,65,000/- బయానా : రూ. 5,66,500/- బిడ్ పెరుగుదల: రూ. 56,650/-

ఆస్తి నం. 4: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, 200 తిరుపతి-చెన్నై బైపాస్ రోడ్‌సమీపాన తూకివాకం జి.పి., తూకివాకం గ్రామ పరిధులలో, కెసిఆర్ లేఅవుట్‌కు అనుకుని సర్వే నం. 290/బి24 వద్ద గల 677.60 చ.గ.ల విస్తీర్ణం ఎం. మంగమ్మ, భర్త: ఎం. రామానందరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం : వెంకటేష్ భూమి, దక్షిణం : పంట కాలువ, తూర్పు : వెంకటేష్ భూమి, పశ్చిమం: ఇ.రంగారెడ్డి భూమి.
రిజర్వు ధర : రూ. 20,73,000/- బయానా : రూ. 2,07,300/- బిడ్ పెరుగుదల: రూ. 20,730/-

ఆస్తి నం. 5: చిత్తూరు జిల్లా, వడమల పేట (మం.), తిరుమాండ్యం (గ్రా), పుడి గ్రూప్ వద్ద గల సర్వే నం.156/3, 156/4బి వద్ద గల ఎ.2.50 సెంట్ల విస్తీర్ణం, శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, తండ్రి: స్వర్గీయ ఎం. రోశిరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం: కాశిం కాలువ, దక్షిణం : ఎ.చెంగారెడ్డి & భక్తవత్సలం రెడ్డి భూమి, తూర్పు : రోడ్, పశ్చిమం: ఎ.చెంగారెడ్డి & భక్తవత్సలం రెడ్డి భూమి.
రిజర్వు ధర : రూ. 1,19,00,000/- బయానా : రూ. 11,90,000/- బిడ్ పెరుగుదల: రూ. 1,19,000/-

ఆస్తి నం. 6: చిత్తూరు జిల్లా (ఆం.ప్ర), వడమల పేట (మం.), తిరుమాండ్యం (గ్రా) పుడి గ్రూప్ వద్ద గల సర్వే నం. 254/5బి1 వద్ద గల ఎ.0.99 సెంట్ల విస్తీర్ణం, శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, తండ్రి: స్వర్గీయ ఎం. రోశిరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం: హేమకుమార్ రెడ్డి ఇల్లు, విశ్వేశ్వరరెడ్డి స్థలం, 1/4వ వాటా బావి, బరి దక్షిణం : డి.నారాయణ రాజు మామిడితోట, తూర్పు : స్వర్గీయ జి.కుమారస్వామి రాజు & డి.నారాయణ రాజు భూమి, పశ్చిమం: కె.నారాయణరెడ్డి స్థలం & కుమారస్వామి రెడ్డి ఇల్లు.
రిజర్వు ధర : రూ. 37,02,000/- బయానా : రూ. 3,70,200/- బిడ్ పెరుగుదల: రూ. 37,020/-

ఆస్తి నం. 7: చిత్తూరు జిల్లా (ఆం.ప్ర), వడమల పేట (మం.), తిరుమాండ్యం (గ్రా) పుడి గ్రూప్ వద్ద గల సర్వే నం. 254/2ఎ వద్ద గల ఎ.0.44 సెంట్ల విస్తీర్ణం, శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, తండ్రి: స్వర్గీయ ఎం. రోశిరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం: ఆర్&బి రోడ్, దక్షిణం : జి. సుబ్రహ్మణ్యం రాజు భూమి, తూర్పు : డి.నారాయణ రాజు భూమి, పశ్చిమం: ఎం. హేమకుమార్ రెడ్డి ఇల్లు.
రిజర్వు ధర : రూ. 26,18,000/- బయానా : రూ. 2,61,800/- బిడ్ పెరుగుదల: రూ. 26,180/-

ఆస్తి నం. 8: ఆం.ప్ర, చిత్తూరు జిల్లా, వడమల పేట (మం.), తిరుమాండ్యం (గ్రా) పుడి గ్రూప్ వద్ద గల సర్వే నం. 150/6బి వద్ద గల ఎ.0.70 సెంట్ల విస్తీర్ణం, శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, తండ్రి: స్వర్గీయ ఎం. రోశిరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం: కె.ఉష భూమి, దక్షిణం : కాంతమ్మ & ఎ. నారాయణరెడ్డి భూమి, తూర్పు :మాధవరెడ్డి, చంద్రమౌళి రెడ్డి, డి.కుమారస్వామి రెడ్డి & ఎ. చెంగారెడ్డి భూమి, పశ్చిమం: ఎ. నారాయణ రెడ్డి భూమి.
రిజర్వు ధర : రూ. 17,85,000/- బయానా : రూ. 1,78,500/- బిడ్ పెరుగుదల: రూ. 17,850/-

ఆస్తి నం. 9: ఆం.ప్ర, చిత్తూరు జిల్లా, వడమల పేట (మం.), పుడి గ్రూప్, తిరుమాండ్యం (గ్రా) వద్ద గల సర్వే నం. 150/6సి వద్ద గల ఎ.0.725 సెంట్ల విస్తీర్ణం, శ్రీ ఎం. విశ్వేశ్వర రెడ్డి, తండ్రి: స్వర్గీయ ఎం. రోశిరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం: ఎం. విశ్వేశ్వర రెడ్డి భూమి, దక్షిణం : ఆర్&బి రోడ్, తూర్పు : ఎ. చెంగారెడ్డి భూమి & శివాలయం భూమి, పశ్చిమం: ఎం. కాంతమ్మ భూమి.
రిజర్వు ధర : రూ. 9,55,000/- బయానా : రూ. 95,500/- బిడ్ పెరుగుదల: రూ. 9,550/-

ఆస్తి నం. 10: ఆం.ప్ర, చిత్తూరు జిల్లా, తిరుపతి గ్రామీణ (మం.), కుంట్రపాకం (గ్రా), వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ సమీపాన గల సర్వే నం. 299/బి వద్ద గల ఎ.1.34 సెంట్ల విస్తీర్ణం, ఎం. ప్రభాకర్ రెడ్డి, తండ్రి: ఎం. రామానందరెడ్డి (ఆస్తి యజమాని)కు చెందిన నగర భూమి. సరిహద్దులు: ఉత్తరం: మాణెమ్మ మరియు శ్రీనివాసులురెడ్డి భూమి, దక్షిణం : కేశవయ్య భూమి, తూర్పు : జయచంద్రారెడ్డి భూమి, పశ్చిమం: శ్రీనివాసులు రెడ్డి భూమి.
రిజర్వు ధర : రూ. 1,62,30,750/- బయానా : రూ. 16,23,075/- బిడ్ పెరుగుదల: రూ. 1,62,308/-

ఇ-వేలం తేది మరియు సమయం: 13.09.2024న మ.12.00గం.ల నుండి సా.5.00గం. మధ్యన (పది నిమిషాల అపరిమిత ఆటో విస్తరణలతో)
వేలం ప్రారంభం అయ్యేంత వరకు బయానా దాఖలుకు చివరి తేది కలదు.
పై ఆస్తులను తనిఖీకి తేదీ మరియు సమయం: 05.09.2024 మ.1.00గం. నుండి సా.5.00గం. మధ్యన

మొబైల్ నం. మరియు చెల్లుబాటు గల ఇమెయిల్ ఐడి ఉపయోగించి https://ebkray.in లో నమోదు చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నిబంధనల కొరకు https://ebkray.in లోని హోమ్‌పేజీలో ఏర్పాటు చేసిన బయ్యర్ మాన్యువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించు నంబర్ : 8291220220, ఇమెయిల్ ఐడి : support.ebkray@psballiance.com. బిడ్డర్లు వారి బిడ్లను దాఖలు చేసే ముందు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ : https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in చూడవలసిందిగా సూచించబడుచున్నారు. ఈ బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత విజయవంతమైన బిడ్డర్‌కు ఇమెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తి గల బిడ్డర్లు సంప్రదించగలరు : అధీకృత అధికారులు, 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్‌రోడ్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, మొబైల్ నం.: 9987321173.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం జరుగుట గురించి సదరు ఋణం యొక్క ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ప్రకటనగా కూడా దీనిని పరిగణించగలరు.

తేది: 21.08.2024 ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ

ఇద్దరి ఆత్మహత్యాయత్నం

- వివాహేతర సంబంధమే కారణం -



చికిత్స పొందుతున్న రాధిక - 108 వాహనంలో సతీష్

చంద్రగిరి, ఆగస్టు 23: చంద్రగిరి మండలం శ్రీవారిమెట్టు మార్గంలో ఇద్దరు పురుగుల మందు ఆత్మహత్యకు యత్నించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు మండలం బంగారెడ్డిపల్లె ఎస్టీ కాలనీకి చెందిన విజయ్, రాధిక(25)కు ఆరేళ్ల కిందట క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. అయితే రాధిక అదే గ్రామానికి చెందిన సతీష్(19)తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. మూడ్రోజుల కిందట రాధిక, సతీష్‌లు ఇళ్ల నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి కుటుంబీకులు గాలిస్తున్నారు. శుక్రవారం ఉదయం వీరిద్దరూ తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని శ్రీవారి మెట్టు మార్గం ద్వారా శ్రీనివాసమంగాపురానికి బయల్దేరారు. ఈ సమయంలో రాధిక తన పిల్లలతో మాట్లాడాలని భర్తకు ఫోన్ చేసింది. అతడికి అనుమానం వచ్చి తన బంధువులతో కలిసి శ్రీవారిమెట్టు మార్గానికి చేరుకున్నారు. శ్రీవారిమెట్టు మార్గంలో 800 మెట్టు సమీపంలో రాధిక, సతీష్‌లు కిందకు దిగుతూ నీరసంగా కనిపించారు. విజయ్ తన భార్య వద్దకొచ్చి పురుగుల మందు తాగి ఉందన్న విషయాన్ని తెలుసుకుని.. అక్కడే వాంతులు చేయడానికి ప్రయత్నించాడు. అనంతరం ఆమెను తన భుజాన వేసుకుని, సతీష్‌ను మరో వ్యక్తి భుజాన వేసుకుని శ్రీవారిమెట్టు వద్దకు చేరుకున్నారు. తర్వాత 108 వాహనంలో వీరిద్దరినీ చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించాక వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దీనిపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతం



వృద్ధులకు చేతికర్రలను అందిస్తున్న వెంకటరత్నం

రామచంద్రాపురం, ఆగస్టు 23: రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రామాపురం విరుపాక్షమ్మ ఆలయం వద్ద సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. వృద్ధ మహిళలకు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం చేతికర్రలను అందజేశారు. ఎస్‌ఐ నాగేంద్రబాబు చట్టాలపై అవగాహన కల్పించారు. పొదుపు సంఘాల సంచాలకుడు నాగరాజు, సిబ్బంది నాగేశ్వర్, వాణి, భార్గవి, పుష్ప, రామాంజులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాకాల, ఆగస్టు 23: మండలంలోని మద్దినాయనిపల్లె సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం వుంటుందని ఏడీఈ నరేంద్ర తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంతోనే సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దామోదరనాయుడు

చంద్రగిరి, ఆగస్టు 23: ప్రకృతి వ్యవసాయంతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రకృతి వ్యసాయదారుడు కొమ్మినేని దామోదరనాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చేపట్టాలనే ఉద్దేశంతో విద్యార్థులలో చైతన్యం కోసం ఆయన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం చంద్రగిరిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ కోర్సులోని విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. హెచ్ఎం విజయ, ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్, ఎస్ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు ధర్మాచారి, అనురాధ, హేమలత, శంకర్, కార్తీక్, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి గ్రామ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, ఆగస్టు 23: చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.చంద్రగిరి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న 72 కిలోమీటర్ల సీసీ రోడ్డు, శ్మశాన వాటికలు, పాఠశాల, అంగన్‌వాడీ ప్రహరీ నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో అనేక చోట్ల వంతెనలు కొట్టుకుపోయాయన్నారు. దీన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సిఫార్సుతో టీటీడీ నిధులు కేటాయించాలని కోరితే వాటిని రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. స్వమాక్స్ స్వచ్ఛంద సంస్థ సీఈవో సంగీతం విశ్వనాథం,సర్పంచ్ రూపామూర్తి, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, ఎంపీడీవో బాలాజీనాయక్, తహసీల్దార్ శివరామసుబ్బయ్య, సీడీపీవో ప్రదీప,ఏపీడీవో పద్మలత, ఏపీవో జ్యోతి,టీడీపీ నాయకులు శివకోటేశ్వరరెడ్డి, గౌస్ బాషా, బాలకృష్ణమూర్తి, అమ్ములు, కొండూరు ప్రవీణ్, వేణు, మునిరత్నం రాయల్, లోకాద్రినాయుడు పాల్గొన్నారు. కాగా, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

గ్రామాల్లో పారదర్శకంగా అభివృద్ధి పనులు

పాకాల, ఆగస్టు 23: పంచాయతీల్లో గ్రామసభల ద్వారా సమష్టి నిర్ణయాలతో పారదర్శకంగా అభివృద్ధి పనులు సాధ్యమని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. పాకాల మండలం కె.వడ్డేపల్లె పంచాయతీలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో అందరూ బాగస్వామ్యం కావాలన్నారు.ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించుకునేలా తీర్మానాలు చేసుకోవాలన్నారు. సర్పంచ్ కవెరలక్ష్మి, జడ్పీటీసీ నంగా పద్మజరెడ్డి, డీపీవో సుశీలాదేవి, డ్వామా పీడీ శ్రీనివాసమూర్తి, జిల్లా పట్టుపరిశ్రమల శాఖ అధికారిణి గీతారాణి, ఎంపీడీవో ప్రభాకర్, తహశీల్దార్ నిత్యానందబాబు, ఈవోపీఆర్డీ మాలతి, ఎంఈవో బాబ్జీ, టీడీపీ మండల కన్వీనర్ బోయపాటి నాగరాజనాయుడు, నాయకులు ఫల్గుణ, బి.మహేష్ కుమార్, చాముండేశ్వరి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



తిరుపతిరూరల్, ఆగస్టు 23: గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లె పంచాయతీల్లో శుక్రవారం జరిగిన గ్రామసభలో 40 పనులకు సంబంధించి రూ.1.90కోట్లకు అనుమతిచ్చారు.సర్పంచ్ జోగిమోహన్,ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దార్ రామాంజులునాయక్, ఎంపీటీసీ-2 సోమశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, టీడీపీ రూరల్‌మండల అధ్యక్షుడు ఎ.ఈశ్వర్‌రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డి, కత్తిసుధాకర్, రఘునాథరెడ్డి,కిశోర్ తదితరులు పాల్గొన్నారు. పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. రూ. 50లక్షల స్త్రీనిధి చెక్కుని మహిళలకు అందజేశారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ చంద్రబాబుతోనే సాధ్యం

రామచంద్రాపురం, ఆగస్టు 23: స్వర్ణాంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మండలంలోని కమ్మకండ్రిగ గ్రామంలో స్వర్ణగ్రామం పేరుతో గ్రామసభ సర్పంచ్ కె.కావ్య, వేణుగోపాల్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఉపాధినిధులను గ్రామసభలో గుర్తించిన పనులకు ఖర్చు చేయాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేశవులునాయుడు, జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు, జిల్లా నాయకులు జనార్దన చౌదరి, లంబోదర నాయుడు, నరసింహారెడ్డి, డిల్లీనాధరెడ్డి, విజయకుమార్, మునెయ్య, అర్జునాయుడు, దేవరాజులునాయుడు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా : నాని



ఎర్రావారిపాలెం, ఆగస్టు 23 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే పులివర్తి నాని చెప్పారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లులో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని సాగుకు అనుసంధానం చేయడం వల్ల రైతుల వ్యవసాయ ఖర్చు భారీగా తగ్గనుందని తెలిపారు.చుట్టుపక్కల మండలాల్లో అమలవుతున్న వాటర్ షెడ్ పథకాన్ని ఎర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాల్లో అమలు చేయాలని రైతులు విన్నవించారు.వైస్ ఎంపీపీ సునీత,టీడీపీ మండల అధ్యక్షుడు మురళి,ప్రధాన కార్యదర్శి మదన్,నాయకులు కొట్టి శివకుమార్, మల్లికార్జున రెడ్డి, అసనాపురం దామోదరం, సుబ్రమణ్యం, చిట్టెమ్మ, వెంకటరత్నం ,రమణా రెడ్డి, సహదేవ రెడ్డి,ప్రతాప రెడ్డి,నాగి రెడ్డి, సండ్రా మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి ,రమణా రెడ్డి, రెడ్డి, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

సాగుకు ఉపాధి అనుసంధానంతో పంచాయతీల బలోపేతం

వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించడంతో గ్రామ పంచాయతీలు బలోపేతం కానున్నాయని ఏపీవో ఆశారాణి చెప్పారు. ఎర్రావారిపాలెం మండలం చెరుకువారిపల్లె రైతు భరోసా కేంద్రంలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. వైస్ సర్పంచ్ వరలక్ష్మి, టీడీపీ నాయకులు వెంకటశివరామి రెడ్డి,పురుషోత్తం రెడ్డి,బాబు, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటేరులో అభివృద్ధి పనులు చేపట్టండి

తిరుపతిరూరల్, ఆగస్టు 23: తిరుపతిరూరల్‌మండలం ఓటేరు పంచాయతీలో ఉపాధిహామీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గసభ్యుడు ఎ.రామానాయుడు, జిల్లాకార్యవర్గసభ్యుడు చిన్నం పెంచలయ్య కోరారు. పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ..రోడ్లు, డ్రైనేజీకాలువలు, ఇతర భవన నిర్మాణ పనులను ఉపాధిహామీపథకంలో కూలీల ద్వారా చేయించాలని కోరారు.కార్యదర్శి గిరిధర్‌రెడ్డి, చెరుకుల జనార్దన యాదవ్, సీపీఐ నాయకులు రాధాకృష్ణ, పద్మనాభరెడ్డి, రైతుసంఘ జిల్లాప్రధానకార్యదర్శి హేమలత, మాజీఉపసర్పంచ్ కృష్ణ, ముని, విజయ, రోజా తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్‌లో గ్రామసభ

తిరుచానూరు, ఆగస్టు 23: తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీలో గ్రామసభ జరిగింది. సర్పంచ్ డీపీ రమణ,కార్యదర్శి కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించండి

మంగళం, ఆగస్టు 23: మంగళం పరిధిలోని ప్రజల అవసరాల నిమిత్తం ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో అధికారులను కోరారు. తిరుమలనగర్, మంగళం, రణధీరపురం, సప్తగిరికాలనీ పంచాయతీల్లో గ్రామసభలకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం, నీటి సమస్య, పార్కు స్థలాలు కబ్జా తదితర సమస్యలపై వినతిపత్రాలిచ్చారు. సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు పొంగళ్లు



పొంగళ్లు తీసుకొస్తున్న రెడ్డివారిపల్లె గ్రామస్తులు

చంద్రగిరి, ఆగస్టు 23: రెడ్డివారిపల్లె గ్రామస్తులు శుక్రవారం చంద్రగిరిలోని మూలస్థాన ఎల్లమ్మకు పొంగళ్లు సమర్పించారు. ఆలయం పునర్నిర్మాణం, కుంభాభిషేకం తర్వాత అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ నాయకులు శివకోటేశ్వరరెడ్డి, పూల నాగరాజు, సర్పంచ్ రేవతి, వైసీపీ నాయకుడు ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతరిక్ష దినోత్సవం



తిరుపతి రూరల్, ఆగస్టు 23: తిరుపతిలోని జాతీయసంస్కృత వర్సిటీ (ఎన్ఎస్‌యూ)లో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి పురుషోత్తంనాయుడు మాట్లాడుతూ.. స్పేస్‌కి సంబంధించిన అంశాల్లో దేశం ఎంతో పురోగతిని సాధించిందని వివరించారు. రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నెహ్రూ మాట్లాడుతూ.. స్పేస్‌పట్ల విద్యార్థులు మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ సాంబశివమూర్తి, అకడమిక్ అఫైర్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ వేదాంతం విష్ణుభట్టాచార్యులు, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ సింగరాజు దక్షిణామూర్తిశర్మ, ప్రొఫెసర్ వెంకట్రావు, ప్రొఫెసర్ సత్యనారాయణాచార్య, డాక్టర్ వేదప్రకాశ్ బోర్కర్, డాక్టర్ నాగలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



శాస్త్రవేత్తల వేషధారణలో విద్యార్థులు

భాకరాపేట: యువత శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని గీతాంజలి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గిరికుమార్‌రెడ్డి అన్నారు. అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో అంతరిక్ష విశేషాలతో పలు ప్రయోగాలు చేయించారు. విద్యార్థులు శాస్త్రవేత్తల వేషధారణలో ఆకట్టుకున్నారు. హెచ్ఎం స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

85 జీవోతో నష్టపోతున్నాం

డిప్యూటీ సీఎంకు పీహెచ్‌సీ వైద్యుల వినతి



పవన్ కల్యాణ్‌కి సమస్యలు తెలియజేస్తున్న పీహెచ్‌సీ వైద్యులు

తిరుపతి(వైద్యం), ఆగస్టు 23: జీవో నెంబరు 85తో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పీహెచ్‌సీ వైద్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి తిరుపతి విమానాశ్రయానికి వచ్చిన ఆయన్ను ఏపీపీహెచ్‌సీడీఏ శాఖ తరఫున కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ జీవో కారణంగా పీజీ అడ్మిషన్లలో 30 శాతంగా ఉన్న క్లినికల్ పీజీ సీట్లు 15 శాతానికి తగ్గిపోయాయన్నారు. అలాగే 50 శాతం ఉన్న నాన్ క్లినికల్ పీజీ సీట్లు 30 శాతానికి తగ్గిపోయాయని వివరించారు. దీనివల్ల పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న 2,500 మంది వైద్యులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి.. సంబంధిత శాఖ మంత్రి, అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని వైద్యులకు హామీ ఇచ్చారు.

కాలినడకన తిరుమలకు నాని

హీరోయిన్ ప్రియాంక కూడా..



కాలినడకన వస్తున్న నాని, ప్రియాంక

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సినీ హీరో నాని శుక్రవారం కాలినడకన తిరుమలకు వచ్చారు. 'సరిపోదా శనివారం' త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో ఆ చిత్ర హీరో నాని, హీరోయిన్ ప్రియాంక రాత్రి తొమ్మిది గంటలకు అలిపిరిలో బయల్దేరి తిరుమలకు చేరుకున్నారు. వీరికి పలువురు అభిమానులు స్వాగతం పలికారు. కాగా, హీరో నాని దంపతులు, హీరోయిన్ ప్రియాంక శనివారం ఉదయం ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు.

కాలూరును సందర్శించిన రూరల్ తహసీల్దార్

తిరుపతిరూరల్, ఆగస్టు 23: కాలూరు గ్రామాన్ని శుక్రవారం తిరుపతి రూరల్ తహసీల్దార్ రామాంజులు నాయక్ సందర్శించారు. గ్రామంలో నూతనంగా చేపడుతున్న ఆలయానికి సంబంధించిన నీడ తన ఇంటిపై పడుతుండడంతో తన కుటుంబానికి కీడు జరుగుతుందని అభ్యంతరం వ్యక్తంచేస్తూ గ్రామానికి చెందిన జయంతి అనే మహిళ కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదుపై స్థానిక రెవెన్యూసిబ్బందితో కలిసి గ్రామానికి వచ్చారు. ఆలయ నిర్మాణం చేపడుతున్న స్థలంతోపాటు ఫిర్యాదుదారు జయంతి ఇంటిని పరిశీలించారు. వీటికి సంబంధించిన రికార్డులను శనివారం తన కార్యాలయంలో సమర్పించాలని, వీటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

టీడీపీ కార్యకర్తలకు నివాళి

చంద్రగిరి, ఆగస్టు 23: చంద్రగిరిలో రెండేళ్ల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తలు గంగపల్లి భాస్కర్, భానుప్రకాష్‌రెడ్డిలకు ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి నివాళి అర్పించారు. వారిద్దరి వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారిళ్లకు వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి, కుటుంబీకులను పరామర్శించారు. టీడీపీ నాయకులు గౌస్‌బాషా, కొండూరు ప్రవీణ్, కోట లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గంధం నడుమ తిరుమలరెడ్డి నగర్



తిరుమలరెడ్డినగర్‌లో రోడ్డుపై నిలిచిన మురుగు - కాలువల్లోనూ స్తంభించిన మురుగు

తిరుపతి (జీవకోన), ఆగస్టు 23: తిరుమలరెడ్డి నగర్‌లోని జనం దుర్గంధం మధ్య నివస్తున్నారు. వీధులన్నీ మురుగుతో నిండిపోయాయి. వార్డు సచివాలయం ముందూ ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో కాలువల ద్వారా సజావుగా మురుగు పారేది. ఐదు నెలల కిందట తిరుమలరెడ్డి నగర్ ప్రధాన రోడ్డును ఆగమేఘాలపై వేశారు. ఈ సమయంలో కాలువల్లో మురుగు వెళ్లడానికి సరైన మార్గాన్ని ఏర్పాటు చేయకుండా రోడ్డు నిర్మించారు. దాంతో అపార్ట్‌మెంట్ వాసులంతా కలిసి మురుగును పొలాల వైపు మళ్లించారు. ఆ పొలాలన్నీ కూడా లేఅవుట్‌లుగా మారడంతో అక్కడికి మురుగు రాకుండా వాటి యజమానులు అడ్డుకట్ట వేశారు. అప్పటి నుంచి మురుగంతా రోడ్లపైనే నిలవడంతో దుర్గంధానికి తోడు దోమలు ఎక్కువయ్యాయి. పలుమార్లు ఈ అంశంపై అధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జర మా లేఖలు కూడా తీస్కోండి సారూ

తిరుమల బ్రేక్ దర్శనాలకు తెలంగాణ నేతల నుంచి పెరుగుతున్న వత్తిడి

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలకు తమ సిఫార్సు లేఖలు కూడా తీసుకోవాలంటూ తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి టీటీడీపై వత్తిడి పెరుగుతోంది. కొవిడ్ సమయంలో రద్దయిన కోటాను పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. రోజూ 60 నుంచి 70 వేల మంది స్వామిని దర్శించుకుంటుండగా వీరిలో 7వేలమందికి పైగా వీఐపీ సిఫార్సు దర్శనాలే ఉంటాయి. జగన్ ప్రభుత్వంలో ఇవి ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. ఏపీ ప్రజాప్రతినిధుల సిఫార్సులతో 1,800 నుంచి 2వేల వరకు బ్రేక్ దర్శనం టికెట్లు ఇస్తుండగా, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులపై 600 నుంచి 700 టికెట్లు ఇచ్చేవారు. పోలీసు, ప్రెస్, న్యాయవ్యవస్థ, ఇన్‌కమ్‌ట్యాక్స్ ఐఏఎస్, టీటీడీ ఉద్యోగులు, కేంద్రమంత్రులు, సీఎంవో ఇలా మరో వెయ్యి నుంచి 1,200 టికెట్లు జారీ చేస్తారు. ఇక, టీటీడీ బోర్డు చైర్మన్‌కు 300, సభ్యులకు 800 టికెట్ల చొప్పున మరో 1,100 టికెట్లు ఇస్తారు. వీటితో పాటు స్వయంగా వచ్చే వీఐపీలు, టీటీడీ అధికారులు, దాతలు కలిపి మరో 600 టికెట్లు, శ్రీవాణిట్రస్టుకు విరాళాలు ఇచ్చే భక్తులకు 1,500 బ్రేక్ టికెట్లు ఇస్తున్నారు. ఇంతమందికి బ్రేక్ దర్శనాలు చేయించడానికి నాలుగైదు గంటల సమయం పడుతోంది. ఇందువల్ల సాధారణ భక్తులకు నిరీక్షణ సమయం పెరిగిపోతోంది. కొవిడ్ తర్వాత వీఐపీ బ్రేక్ దర్శనాల నియంత్రణలో భాగంగా తెలంగాణ నుంచి స్వయంగా వచ్చే ప్రజాప్రతినిధులకు మాత్రమే ప్రొటోకాల్ దర్శనాలు చేయించాలని, సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు ఇవ్వకూడదనే నిబంధన టీటీడీ పెట్టుకుంది. దీంతో 700 వీఐపీ బ్రేక్ దర్శనాలు తగ్గాయి.అయితే తెలంగాణలోనూ, ఏపీలోనూ కొత్త ప్రభుత్వాలు వచ్చాక తెలంగాణ ప్రతినిధులనుంచి డిమాండ్ పెరిగింది. తెలంగాణ ప్రజలు కూడా భక్తులేనని, గతంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై దర్శనాలు ఇచ్చే పద్ధతిని తిరిగి అమలుచేయాలని ఇటీవల దర్శనానికి తిరుమలకు వచ్చిన తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఇదే తరహాలో పలువురు టీడీపీ అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ విషయంలో ఏపీ సీఎం నిర్ణయం ప్రకారం నడుచుకోవాలని టీటీడీ అధికారులు భావిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

PULICHERLA RAMANAVANI W/o GANGULAKURTHI CHAKRAPANI Residing at 9-23,Sai Kalyan Layouts,Srinivasa Mangapuram Rd.,Kalur,Tirupati Rural Dist,A.P.-517505. Changed my name as PULICHARLA RAMANAVANI.
AJT - 10760

CHANGE OF NAME

I, Velugu Bantla Thatha Narayana murthy S/o Velugu Bantla Venkateswarlu Residing At D.No:61(1) 054, Sarada Nagar, Near Lap School, Chillakur (P&m) - 524101, Tirupati Dist, A.p. Hence I State That My Name Has Been Changed From Velugu Bantla Thatha Naraya Namurthy (My Old Name) To Velugubantla TATA NARAYANAMURTHY (My New Name).
AJT - 4220

WANTED ACCOUNTS ASSISTS

B.Com/M.Com graduates with Tally & MS Offie to work at Auditor's office,Chittoor- M.Keasavulu Naidu, Auditor, Chittoor Cell:9440737757
AJT - 4477

PLOT FOR SALE

★ CRDA approved Chodavaram, Vijayawada gated layout Plots, 15 minutes from Benz Circle beautiful location between Krishna River & KEB Canal.
M-9948099840, 9866602266 AJH-96269

TO-LET

★ తిరుపతి, మంగళం రోడ్‌లో RTO ఆఫీసు దగ్గరలో, విష్ణు హోమ్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.104, 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్, రూఫ్ ఫేసింగ్. Ph: 8142084239 AJH-529

CHANGE OF NAME

I, Mucheli Karunakar (Old Name) S/o Mucheli Krishna Reddy R/o D. No. 3-20, Athuru Village & Post, Renigunta Mandal, Tirupati Dt. AP Have Changed My Name To Mucheli Karunakar Reddy
AJT - 4222

WANTED

శ్రీ వెంకటశివ ఫుట్‌వేర్, తీర్థకట్టవీధి, తిరుపతి నందు పనిచేయుటకు అనుభవం గల వారికి (జీతం 12 వేలు), కొత్తవారికి (జీతం 9 వేలు), ఆసక్తిగల వారు సంప్ర. : 83412 36954, 93462 50782
AJT - 4218

ఫ్లాట్స్ అమ్మబడును

రూ.1,99,000/-లకే టీటీడీ వెంకటేశ్వర స్వామి గుడి, అప్పలాయగుంట దగ్గర/ పాపానాయుడు పేట ప్రపంచ ప్రసిద్ధి చెందిన శివుని గుడి దగ్గర 20 అం॥ల ఫ్లాట్ నీరు, విద్యుత్ సదుపాయాలతో అమ్మ బడును. సం.ప్ర. సెల్: 83090 97277
AJT-187385

WANTED SUPUERVISOR

గంగ గణపతి స్టీల్స్ & సిమెంట్ నందు పనిచేయుటకు Supervisor కావలెను. Salary : 15,000/-, Timings : 8.00 A.M. to 8.00 P.M., One Hour Lunch Break, Sunday Holiday. Cont. : 94947 48471
AJT - 4212

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 198059

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k.
Ph: 9160900024, 9640400073 AJH-16356

CHANGE OF NAME

I, SHAIK MOHAMMAD IMDADULLA , (Old Name), R/o D.No. 5-1-G-64, Saidapeta, Madanapalle, Annamayya Dist., A.P., India, have changed my name as SHAIK IMDADULLAH, (New Name)
AJT - 4221

CHANGE OF NAME

I, PALEPU SUDHEER KUMAR REDDY S/o PALEPU RAJAGOPAL REDDY Residing at KOTA (V&P), KOTA (M) - 524411, TIRUPATI Dist., A.P. Hence I state That My Name has been Changed from PALEPU VENKATA SUDHEER KUMAR REDDY (My Old Name) To PALEPU SUDHEER KUMAR REDDY (My New Name).
AJT - 4219

LEASE / RENT

తిరుపతి పెద్దకాపు లే అవుట్ నందు సుమారు 3700 చ.అ. గల భవనం గోడౌన్స్/కమర్షియల్ ఉపయోగములకు వీలుగా అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సంప్ర. : 94908 44434, 63018 00764
AJT - 4216

REALESTATE

తిరుపతి ప్రతి ఏరియాలో మీకు కావలసిన ఫ్లాట్స్, ల్యాండ్స్ కమర్షియల్ ప్లాట్స్ లీజ్ ఇవ్వబడును & మీ ఫ్లాట్స్ అమ్మించబడును. కొండవాడ, చెర్లోపల్లి, మల్లంగుంట, తనపల్లి, తిరుచానూరు, రేణిగుంట ఎయిర్‌పోర్టు, మంగళం : 81796 68059
AJT - 4204

మధువర్షిణి మ్యారేజెస్

■ గత 21 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ, 2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న అగ్రగామి సంస్థ. సంప్ర॥ తోట రవినాయుడు, మధువర్షిణి మ్యారేజెస్. ఒంగోలు. సెల్ : 93921 92193
AJO-200058

అరుణోదయ వాటర్ ప్రూఫింగ్

★ రూఫ్, బాత్ రూమ్స్, స్లాబ్, బోర్లు, సైడ్‌వాల్స్, ట్యాంక్ లీకేజీలను క్వాలిటీ కెమికల్స్‌తో అనుభవం గల వర్కర్స్‌తో టెక్నికల్‌గా 8 సం.ల గ్యారంటీతో చేయబడును. Ph: 9642959455 AJH-528

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

పవన్ కల్యాణ్‌కు సాదర స్వాగతం



పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు ఆరణి, నాని, టీడీపీ నేతలు

తిరుపతి అర్బన్, ఆగస్టు 23: అన్నమయ్య జిల్లాలో పలు గ్రామసభల్లో పాల్గొనడానికి శుక్రవారం ఉదయం తిరుపతి విమానాశ్రయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఘనస్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో.. ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, జనసేన తిరుపతి ఇన్‌చార్జి కిరణ్‌రాయల్, పట్టణాధ్యక్షుడు రాజారెడ్డి తదితరులున్నారు.

తిరుపతి, ఆంధ్రజ్యోతి: విమానాశ్రయంలో డిప్యూటీ సీఎంకు తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, సీనియర్ నేత ఊకా విజయకుమార్, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ కూడా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ గురువారం పరకామణి లెక్కింపులు నిర్వహించి, శుక్రవారం ఉదయం ప్రకటించింది. ఇక, గురువారం 63,202 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 34,057 మంది తలనీలాలు సమర్పించారు.

ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్‌ను తొలగించండి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 23: ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్‌ను తొలగించాలని ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడికి వైఎస్ఆర్ విద్యార్థి విభాగం వర్సిటీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ఎస్సీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి నాగరాజు విన్నవించారు. రాకేష్, ముని, నరేష్, మధు, పవన్, లిఖిత్ ఉన్నారు.

వ్యాయామం దినచర్యలో భాగం కావాలి



ఆరణి మదన్‌ను సన్మానిస్తున్న శంకర్ జిమ్ నిర్వాహకులు

తిరుపతి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వ్యాయామం ప్రతిఒక్కరి దినచర్యలో భాగం కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు మదన్ అన్నారు. అన్నమయ్య సర్కిల్లో శంకర్ జిమ్ 20వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిమ్‌లో కొత్త పరికరాలను మదన్ ప్రారంభించి, నిర్వాహకుడు దండు దామోదర్‌ను ప్రశంసించారు.

విజయవాడలో 1న సీపీఎస్ బ్లాక్‌డే సదస్సు

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 23: విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సెప్టెంబరు ఒకటో తేదీన సీపీఎస్ బ్లాక్‌డే సదస్సు జరగనుందని సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయకపోగా.. జీపీఎస్ అమలు చేసి ఉద్యోగుల ఆశలు అడియాశలు చేసిందని విమర్శించారు. దీంతో ఉద్యోగులు ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఆ పోరాట సమయంలో తమ సంఘం సెప్టెంబరు ఒకటో తేదీని సీపీఎస్ బ్లాక్‌డేగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సదస్సును ఉద్యోగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు వి.పవన్, భరత్, శ్రీకాంత్, శివప్రసాద్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా అందించండి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న పులివర్తి సుధారెడ్డి

తిరుపతి(విద్య), ఆగస్టు 23: తప్పుల్లేని ఓటరు జాబితా అందించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి కోరారు. శుక్రవారం ఆర్డీవో నిశాంత్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. మూడేళ్లుగా దొంగ ఓట్లు, డెత్ ఓట్లు, కొత్త ఓట్ల నమోదుపై పోరాటం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఓటర్ వెరిఫికేషన్ ప్రారంభమైందని, బీఎల్వోలు చిత్తశుద్ధితో పనిచేసి.. దొంగ ఓట్లను తొలగించాలని విన్నవించారు. తప్పుల్లేని ఓటరు జాబితా విడుదలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని సుధారెడ్డి స్పష్టం చేశారు.

ఎస్పీకి అభినందన

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 23: ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన వరదయ్యపాలెం ఏఎస్ఐ షణ్ముగంను సస్పెండ్ చేసిన ఎస్పీ సుబ్బరాయుడిని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అభినందించారు. పోలీసు విభాగంలో ప్రజల పట్ల నిర్లక్ష్యం తారస్థాయిలో ఉందన్నారు. కష్టాన్ని చెప్పడానికి వచ్చిన సామాన్య, మధ్య తరగతి ప్రజల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తోందన్నారు. ఈ పరిస్థితి మార్చడానికి ఎస్పీ వ్యవహరించిన తీరు అభినందనీయమని చెప్పారు.

మేయర్‌ను కలిసిన జైపూర్ బృందం



తిరుపతి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాలకు చెందిన అధికారుల బృందం శుక్రవారం తిరుపతికి వచ్చింది. పారిశుధ్య నిర్వహణ, ప్రాసెసింగ్ ప్లాంట్ల పనితీరును పరిశీలించింది. ఈసందర్భంగా మేయర్ డాక్టర్ శిరీషను కమిటీ సభ్యులు కలిశారు. అభివృద్ధి పనులకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే జైపూర్‌ను సందర్శించాలని మేయర్‌ను వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ చరణ్ తేజ్ రెడ్డి, ఎంహెచ్‌వో యువఅన్వేష్ రెడ్డి, ఆర్వో సేతు మాధవ్, జైపూర్ ప్రతినిధులు కిషోర్ ప్రజాతి, భరద్వాజ్, ఓంప్రకాష్ కాల, ప్రదీప్ కుమార్ మిశ్రా, మనోహర్ ఆచార్య, అభయ్ పురోహిత్, రామ్‌స్వరూప్ మీనా పాల్గొన్నారు.

తిరుమలేశుడి సేవలో ప్రముఖులు



పార్థసారధి

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారధి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తెలంగాణ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.

కూరగాయల అలంకరణలో అన్నపూర్ణాదేవి



తిరుపతి అర్బన్, ఆగస్టు 23: శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా లక్ష్మీపురం కూడలిలోని అన్నపూర్ణాదేవి ఆలయంలో ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పళ్లు, పత్రాలతో శాకాంబరిదేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

కాలువల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలే

సిల్ట్ తొలగింపులో బయటపడుతున్న గుట్టలు



తిరుపతి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని మురుగు కాలువల్లో కొద్దిరోజుల్లో సిల్ట్ (పూడిక) తీస్తున్నారు. ఈక్రమంలో నగర నడిబొడ్డులోని ప్రధాన కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగుట్టలుగా బయటపడుతున్నాయి. స్థానిక కరిమారియమ్మ గుడి పక్కన, ఎదురుగా సున్నపువీధిలో శుక్రవారం సిల్ట్ తీస్తుండగా పెద్దఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు పోగయ్యాయి. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, చెప్పులతో కాలువలు నిండిపోయాయి. నగరంలోని కాలువల్లో ఎక్కడా చెత్త ఉండకూడదని, మురుగు నిల్వ ఉండకుండా చూడాలని కమిషనర్ నారపరెడ్డి మౌర్య తీసుకున్న చర్యలతో కొద్దిరోజులుగా సిల్ట్ తొలగిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు పూర్తిగా నిండిపోవడం వల్ల చిన్నపాటి వర్షానికే నగరంలోని వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. వర్షాలు కురవకముందే సిల్ట్ తీయడం వల్ల ఈ సమస్యను తప్పించవచ్చని కమిషనర్ తీసుకున్న నిర్ణయం స్వాగతించాల్సిందే. అయితే అప్పటిలోపు కాలువలు మళ్లీ చెత్తతో నిండిపోదన్న గ్యారెంటీ లేదు. అందువల్ల ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, కాలువల్లో వ్యర్థాలు వేయకుండా గట్టిగా చర్యలు తీసుకుంటే కొంతవరకు కాలువల్లో చెత్త పేరుకోకుండా నియంత్రించవచ్చు.



మామూలిస్తేనే సదరం సర్టిఫికెట్

- రుయాస్పత్రిలో ఇన్‌చార్జి అధికారిపై విమర్శల వెల్లువ

తిరుపతి(వైద్యం), ఆగస్టు 23: దివ్యాంగులను పరీక్షించి వారి అంగవైకల్యాన్ని గుర్తించి ఎంత శాతం ఉందో నిర్ధారిస్తూ సదరం సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇందుకోసం ప్రతి మంగళ, శుక్రవారాల్లో రుయాస్పత్రిలో మెడికల్ బోర్డు నిర్వహిస్తారు. దీనికి మన జిల్లా నుంచే కాకుండా చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, కడప నుంచి కూడా దివ్యాంగులు వస్తుంటారు. సదరం కార్యాలయంలో వీరి వివరాలు నమోదు చేసే అధికారి రెండు వారాలుగా సెలవుపై వెళ్లడంతో ఆ బాధ్యతలను ఓ సీనియర్ అసిస్టెంటుకు అప్పగించారు. ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించే ఈ అధికారి మాత్రం మామూలిస్తేనే సదరం సర్టిఫికెట్ ఇస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. గత వారం చిట్టమూరు మండలానికి చెందిన శీనయ్య అనే దివ్యాంగుడు ధ్రువీకరణ పత్రం కోసం సదరం క్యాంపునకు వస్తే మామూలివ్వలేమని చెప్పడంతో వచ్చేనెల రండి అంటూ వెనుదిరిగి పంపారని బాధితులు ఆరోపించారు. రెండు వారాలుగా ఇదే తంతు జరుగుతోందట. ఇదిలా ఉంటే.. ఇన్‌చార్జి అధికారి గురువారం కార్యాలయానికి సంబంధించిన పనిపై విజయవాడలోని కోర్టుకు వెళ్లారు. ఈ సమయంలో సదరం సర్టిఫికెట్ల జారీ బాధ్యతలను అధికారులు ఎవరికీ అప్పగించలేదు. దాంతో శుక్రవారం సదరం కార్యాలయం.. సిబ్బంది లేక వెలవెలబోయింది. దూరప్రాంతాల నుంచి సదరం సర్టిఫికెట్ల కోసం వచ్చినవారంతా రోజంతా కార్యాలయం ముందు నిరీక్షించి వెనుదిరిగారు. అంగవైకల్యంతో బాధపడేవారిని ఇలా ఇబ్బందులకు గురిచేయకుండా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.



శుక్రవారం సిబ్బంది లేక ఖాళీగా ఉన్న సదరం కార్యాలయం

ప్రకాశం పంతులు ఆదర్శనీయుడు



టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళి అర్పిస్తున్న జేసీ శుభం బన్సల్, ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి(విద్య), ఆగస్టు 23: ఆంధ్ర కేసరిగా పేరుగాంచిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయుడని జేసీ శుభం బన్సల్ తెలిపారు. ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికర ఇన్‌చార్జి అధికారి చంద్రశేఖర్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి(నేరవిభాగం): ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు వెంకట్రావు, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): ఎస్వీయూలోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి వద్ద ఇన్‌చార్జి వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పుష్పాంజలి ఘటించారు. ప్రకాశం పంతులు ఆలోచనల నుంచే 1954లో ఎస్వీయూకు రూపకల్పన జరిగిందని గుర్తు చేసుకున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

28న కెమెరాల టెండర్ కమ్ వేలం

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ గుడుల్లో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన.. ఉపయోగించిన, పాక్షికంగా దెబ్బతిన్న కెమెరాలు మొత్తం ఆరు లాట్లు ఈనెల 28వ తేదీన టెండర్ కమ్ వేలం వేయనున్నారు. అలాగే 30,31 తేదీల్లో కాపర్-2, సిల్వర్ కోటెడ్ రాగి రేకులను కూడా టెండర్ కమ్ వేలం వేయనున్నారు. ఇందులో 30వ తేదీన 15 లాట్ల కాపర్-2 (3వేల కిలోలు), 31వ తేదీన 12 లాట్ల సిల్వర్ కోటెడ్ రాగి రేకులు (2,400 కిలోలు) వేలానికి ఉంచనున్నారు. అదనపు వివరాల కోసం తిరుపతిలోని హరేరామ హరేకృష్ణ రోడ్డులో ఉన్న టీటీడీ మార్కెటింగ్ విభాగాన్ని 0877 2264429 నెంబరు ద్వారా సంప్రదించాలని టీటీడీ కోరింది.

వచ్చే నెల 7లోపు జీతాలు

కలెక్టర్ హామీతో సమ్మె విరమించిన కార్మికులు



కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

తిరుపతి (కలెక్టరేట్/వైద్యం), ఆగస్టు 23: ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, ఎస్వీ వైద్య కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు వచ్చేనెల ఏడో తేదీలోపు పెండింగ్ జీతాలు చెల్లిస్తామని కలెక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సమ్మె విరమించారు. ఐదు నెలలుగా జీతాలివ్వడం లేదంటూ శుక్రవారం కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. ఆస్పత్రి ఆవరణలో ధర్నా చేపట్టారు. వీరికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర మద్దతుగా నిలిచారు. అనంతరం కార్మికుల సమస్యలను ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థసారథిరెడ్డికి, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు కార్మికులతో కలిసి కలెక్టర్‌ను కలిసి సమస్యను తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సంబంధిత కాంట్రాక్టరుపై చర్యలు తీసుకుంటామని, పెండింగ్‌లోని జీతాలను వచ్చేనెల ఏడో తేదీలోపు చెల్లించేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులు సమ్మె విరమించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు సునీల్, పురుషోత్తం, మంజుల పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 23: తిరుపతిలో ఓ బాలికపై అత్యాచారం ఘటనపై పోక్సో కేసు నమోదయ్యింది.వెస్ట్ ఎస్ఐ బాలకృష్ణ కథనం మేరకు ...తిరుపతిలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ బాలిక అవ్వ సత్యవేడులో వంటమనిషిగా గతంలో పనిచేసేది. ఆ సమయంలో ఈ బాలిక అక్కడే 7వ తరగతి చదువుకునేది. ఈ క్రమంలో సత్యవేడు మండలం కన్నవరానికి చెందిన రుషితో పరిచయం ఏర్పడింది. ప్రస్తుతం శ్రీసిటీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రుషి రెండు రోజుల క్రితం తిరుపతికి వచ్చాడు. ఆ బాలిక చదువుకునే పాఠశాల వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం అందరూ భోజనానికివెళ్లిన సమయం చూసి ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ బాలకృష్ణ ముద్దాయిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

రేపు వృద్ధ దంపతులకు కనకాభిషేకం

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 23: టీటీడీకి చెందిన శ్రీపద్మావతి కళాణమండపం-3లో శ్రీవాసవీ ఆర్యవైశ్య సేవా సమాజం ఆధ్వర్యంలో 50 ఏళ్లు నిండిన వృద్ధ దంపతులకు ఆదివారం కనకాభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు డి.నరసింహులు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియాకు తెలిపారు. 108మంది దంపతులకు కనకాభిషేకం చేస్తామన్నారు. పి.రామమూర్తి,సురేష్,మధుసూదనరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో టపాకాయల పేలుడు

- తీవ్రతకు కుప్పకూలిన భవనం
- భార్య, భర్త, కుమారుడికి తీవ్రగాయాలు
- భారీగా నిల్వ ఉంచడమే కారణం



పేలుళ్ల ధాటికి కుప్పకూలిన భవనం - గాయపడి చికిత్సపొందుతున్న ఖాదర్ బాషా - తీవ్రంగా గాయపడ్డ బాలుడు హమీద్ బాషా

గంగవరం, ఆగస్టు 23: భారీగా టపాకాయలను నిల్వ ఉంచిన ఇంట్లో పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న భార్య, భర్త, మూడేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన గంగవరం మండలం మారేడుపల్లెలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. మారేడుపల్లెకు చెందిన ఖాదర్ బాషా(39) ఏటా టపాకాయల లైసెన్సు పొంది విక్రయిస్తుంటారు. దీంతోపాటు ఇంట్లో నిల్వ ఉంచుకొని ఏదైనా ఊరేగింపులకు, కార్యాలకు అమ్మేవారు. శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో పలమనేరు నుంచి ఖాదర్ బాషా ఇంటికి వచ్చారు. ఆ కొద్దిసేపటికే ఏం జరిగిందో కానీ.. భారీ పేలుడు శబ్దం వినిపించింది. పేలుడు తీవ్రతకు ఇల్లు కుప్పకూలి నేలమట్టమైపోయింది. ఇంట్లోని బీరువాలు, కిటికీలు, పలు వస్తువులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరి పడ్డాయి. ఇంటి సమీపంలోని రెండు ఆవులు మృతిచెందాయి. ఇంట్లోనే ఉన్న ఖాదర్ బాషా, అతడి మూడేళ్ల కుమారుడు హమీద్ బాషా రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్నారు. స్థానికులు వెంటనే పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఖాదర్ బాషా భార్య జరీనా (35) ఆచూకీ కనబడకపోవడంతో చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెదికారు. చివరకు కూలిన గోడల కింద ఉన్న ఆమెను గుర్తించారు. గంగవరం సీఐ ప్రసాద్, పోలీసులు సమీపంలోని ఎక్స్‌కవేటర్‌ను రప్పించి కూలిన గోడలను పక్కకు తీయించి అతికష్టంపై జరీనాను బయటకు తీయగలిగారు. వీరి ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇళ్లు భూకంపం వచ్చినట్లు అవడంతో.. ప్రజలు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు.

తప్పిన పెను ప్రమాదం

పేలుడు సంభవించిన భవనం సమీపంలోనే ఓ చిల్లర దుకాణం ఉంది. ఇక్కడ రాత్రి 9.30 గంటల వరకు సుమారు 20 మంది వరకు కూర్చొని ఉంటారు. పేలుడు సమయంలో ఆలయం వద్ద పూజ ఉండటంతో ఇక్కడ గుమికూడే వాళ్లంతా అక్కడికి వెళ్లారు. దీంతో పెను ప్రమాదమే తప్పింది. ఒకవేళ పేలుడు సమయంలో వీరంతా ఉన్నట్లయితే.. వీరూ తీవ్రంగా గాయపడి ఉండేవారు.


పేలింది నల్లమందా.. టపాకాయలా?

ఇంత భారీ పేలుడు సంభవించిందంటే ఇంట్లో భారీగా ఉన్న నల్లమందా లేదా టపాకాయల నిల్వలా.. ఏది కారణమనే అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఇలా ఇళ్లల్లో అక్రమంగా టపాకాయలు నిల్వ ఉంచుతున్నారన్న ఆరోపణలున్నాయి. గంగవరంలో ఇంకా పలుచోట్ల టపాకాయలు అక్రమంగా నిల్వ ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. ఇలాంటి ప్రమాదం మరొకటి జరగకముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు: టీటీడీ

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): 'తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ 'టీటీడీదేవస్థానమ్స్.ఏపీ.జీవోవీ.ఇన్' ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో తమ ఆధార్‌కార్డు నెంబరు, చిరునామాతో టికెట్లు బుక్ చేసుకోవాలి. దళారులను నమ్మి మోసపోవద్దు' అంటూ టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. తమిళనాడుకు చెందిన నలుగురు భక్తులు బుధవారం ఉదయం శ్రీవారి కల్యాణోత్సవానికి నకిలీ టికెట్లతో ప్రవేశించారని, వారిని విజిలెన్స్ అధికారులు గుర్తించి విచారించారు. తిరుపత్తూరుకుచెందిన ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు అన్నాదురై అనే వ్యక్తి పాస్‌పోర్టులోని చివరి నెంబర్లను మార్చి కల్యాణోత్సవం టికెట్లను బుక్ చేసినట్టు గుర్తించారు. పైగా ఆ టికెట్లను భక్తులకు అధిక ధరకు విక్రయించినట్టు తేలడంతో పోలీసులకు విజిలెన్స్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో టీటీడీ యాజమాన్యం దళారీల ఏరివేతపై దృష్టి పెట్టిందని తెలిపింది. టికెట్లు నకిలీగా తేలితే భక్తులు కూడా అనవసరమైన ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆ ప్రకటనలో పేర్కొంది.





టంగుటూరికి ఘన నివాళి



నాయుడుపేటటౌన్, ఆగస్టు 23 : ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని నాయుడుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు అన్నారు. శుక్రవారం ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశంపంతులు నాయుడుపేటలోని జనరల్ స్కూల్‌లో విద్యను అభ్యసించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, జి. వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, గోవర్ధన్, గురవయ్య, సుధీర్, భవానీ, శైలజ, శోభా, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు పూర్తి భద్రత కల్పించాలి

నాయుడుపేట, ఆగస్టు 23 : పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు పూర్తి భద్రత కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు శివకవి ముకుంద అన్నారు. నాయుడుపేట మండలం మేనకూరు సెజ్‌లో శుక్రవారం సీఐటీయూ నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు జిల్లాకార్యవర్గ సభ్యులు పి. మునిరాజ మాట్లాడుతూ అచ్యుతాపురం ఎసెన్షియల్ కంపెనీలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన ప్రమాదంలో 18 మంది కార్మికులు మృతి చెందడం, దాదాపు 50మంది క్షతగాత్రులపాలవడం విచారకరమన్నారు. అందుకు బాధ్యులైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీహెచ్ రమణయ్య, సుబ్రహ్మణ్యం, అల్లెయ్య, మణెమ్మ ఉన్నారు.

కేజీబీవీ పాఠశాలలో అధికారుల తనిఖీ

తడ, ఆగస్టు 23: తడ వద్దనున్న కేజీబీవీ పాఠశాలను శుక్రవారం జిల్లా సమగ్ర శిక్షా అధికారి సురేష్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేసి వసతుల గురించి అడిగి తెలుసుకొన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి రాజమ్మ విద్యార్థినుల భద్రతపై సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేసి మెను ప్రకారం భోజనాలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారి శ్రీధర్, ప్రత్యామ్నాయ పాఠశాల కోఆర్డినేటర్ పుష్పమ్మ, విద్యాశాఖాధికారి మల్లికార్జున పాల్గొన్నారు.

చెంగాళమ్మ ఆలయంలో వరలక్ష్మీవ్రతం



సూళ్లూరుపేట, ఆగస్టు 23: చెంగాళమ్మ ఆలయంలో శ్రావణ మాస మూడో శుక్ర వారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. ముందుగా ఉభయ దాతలచే పూజా సామగ్రిని అమ్మవారి చెంతకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆస్థాన మండపంలో కొలువుదీర్చిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్దకు తీసుకొచ్చి సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు చేశారు. చిట్టేటి పెరుమాల్, కర్లపూడి సురేష్, భాస్కర ఆచ్చారి, దర్శి శ్రీనివాసరావు దంపతలు ఉభయకర్తలుగా వ్యవహరించారు. వీరికి ఆలయ ఇన్‌చార్జి ఈవో శ్రీనివాసబాబు ఆలయ మర్యాదలు అందజేశారు.

సెలవుదినాల్లో క్లాసులు నిర్వహిస్తే అడ్డుకుంటాం

నాయుడుపేట, ఆగస్టు 23 : ప్రభుత్వ సెలవుదినాల్లో ప్రైవేట్ పాఠశాలలు క్లాసులు నిర్వహిస్తే అడ్డుకుంటామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తడుకు చందు అన్నారు. ఎంఈవో మునిరత్నంకు శుక్రవారం ఆ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ ఉండాలని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఉండాలని కోరారు. ఏబీవీపీ నాయకులు భరత్, తులసీ, గణేష్ ఉన్నారు.

ఓజిలి పాఠశాలలో గ్యాస్ సిలిండర్ లీక్

ఓజిలి, ఆగస్టు 23 : ఓజిలిలోని ఎలిమెంటరీ (ఏడబ్ల్యూ) పాఠశాలలో శుక్రవారం గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో ఉన్నట్టుండి మంటలు వ్యాపించాయి. దీంతో స్టౌవ్‌పై గుడ్లు ఉడకపెడుతున్న నిర్వాహకురాలు అప్రమత్తంగా వ్యవహరించి బయటకు వచ్చివేయడంతో పెద్దప్రమాదం తప్పిపోయింది. మంటలు వ్యాపించి గది పొగతో నిండిపోయింది. ఉపాధ్యాయిని రవికుమారి, నారాయణలు 100కు డైల్ చేయడంతోపాటు ఎంఈఓ శైలజకు కూడా సమాచారం అందించారు. ఓజిలి ఎస్‌ఐ రవిబాబు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఓ యువకుడి సాయంతో మంటలను అదుపుచేసి ఎలాంటి ప్రమాదం జరగకుండా కాపాడారు.

వైసీపీని వీడిన చిల్లమానుచేను సర్పంచ్

ఓజిలి, ఆగస్టు 23 : ఓజిలి మండలం చిల్లమానుచేను సర్పంచ్ పారిచర్ల సాయిరామ్ వైసీపీని వీడినట్లు శుక్రవారం తెలిపారు. తన వ్యక్తిగత కారణాలతోనే వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. చిల్లమానుచేను పంచాయతీ అభివృద్ధిలో తన వంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు. తాను ఏపార్టీలోనూ చేరడంలేదన్నారు.

ఙభావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

గూడూరు అర్బన్, ఆగస్టు 23: అంతరిక్షంలో మన శాస్త్రవేత్తలు సాధిస్తున్న విజయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నా రు. శుక్రవారం డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో అంతరిక్ష విశేషాల ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అయన మాట్లాడుతూ నేటి యువతరం శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయిలకు ఎదగాలన్నారు. షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథశర్మ మాట్లాడుతూ గతంలో విదేశాల సహకారంతో అంతరిక్ష ప్రయోగాలు చేసే స్థాయి నుంచి ప్రస్తుతం విదేశాల అంతరిక్ష ప్రయోగాలకు భారత్ సహకారం అందించే స్థాయికి ఎదిగిందన్నారు. భారతప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి నాగసాయిసూరి మాట్లాడుతూ చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం అయిన రోజును భారత ప్రభుత్వం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమన్నారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాధవి, డాక్టర్ మెహర్‌మణి, విద్యాసాగర్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

గూడూరు అర్బన్, ఆగస్టు 23: పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల్లో ప్రమాదాల శాతం పెరుగుతుండడంతో కార్మికులు మృతిచెందడంతోపాటు క్షతగాత్రులు అవుతున్నారన్నారు. దీంతో వారి కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుని కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, బీవీరమణయ్య, సురేష్, మణి, ప్రసాద్, శంకరయ్య, రమణయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓ జంట ఆత్మహత్యాయత్నం

వివాహేతర సంబంధమే కారణం



చికిత్స పొందుతున్న రాధిక, 108 వాహనంలో సతీష్

చంద్రగిరి, ఆగస్టు 23: చంద్రగిరి మండలం శ్రీవారి మెట్టు మార్గంలో ఓ జంట పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు మండలం బంగారెడ్డిపల్లె ఎస్టీ కాలనీకి చెందిన విజయ్, రాధిక(25)కు ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. అయితే రాధిక అదే గ్రామానికి చెందిన సతీష్(19)తో మూడ్రోజుల కిందట వెళ్లిపోయింది. శుక్రవారం ఉదయం వీరిద్దరూ తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని శ్రీవారి మెట్టు మార్గం ద్వారా శ్రీనివాసమంగాపురానికి బయల్దేరారు. ఈ సమయంలో రాధిక తన పిల్లలతో మాట్లాడాలని భర్తకు ఫోన్ చేసింది. అతడికి అనుమానం వచ్చి తన బంధువులతో కలిసి శ్రీవారిమెట్టు మార్గానికి చేరుకున్నారు.800వ మెట్టు సమీపంలో రాధిక, సతీష్ కిందకు దిగుతూ నీరసంగా కనిపించారు. విజయ్ తన భార్య వద్దకొచ్చి పురుగుల మందు తాగి ఉందన్న విషయాన్ని తెలుసుకున్నాడు.వారిద్దరినీ చికిత్స నిమిత్తం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దీనిపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నిమ్మకాయల అలంకరణలో పోలేరమ్మ



నాయుడుపేట టౌన్, ఆగస్టు 23 : పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలసిన గ్రామ దేవత పోలేరమ్మ నిమ్మకాయల అలంకరణలో దర్శనమిచ్చారు. మూడవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించారు. అలాగే పట్టణంలోని మానసాదేవి, అంకమ్మ, మూకాంబికాదేవి, కన్యకాపరమేశ్వరి, దుర్గాదేవి ఆలయాలలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేపటి నుంచి కుంభాభిషేక వేడుకలు

సూళ్లూరుపేట, ఆగస్టు 23: సూళ్లూరుపేట పట్టణం మన్నారుపోలూరులోని సత్యా జాంబవతి సమేత అలఘు మల్లారి కృష్ణస్వామి ఆలయంలో ఈనెల 25 నుంచి 28 వరకు కుంభాభిషేక వేడుకలు జరగనున్నాయి. 25న ఆదివారం సాయంత్రం ఆచార్యవరణం, మత్సంగ్రహణం, అంకురార్పణతో ఈ వేడుకలు మొదలుకానున్నాయి. 26న యాగశాలవాస్తు, అకల్మషహోమం, రక్షాబంధనం, అష్టబంధన సమర్పణ, అగ్నిప్రతిష్ఠ, 27న అధివాసాలు, మహాశాంతి హోమం, తిరుమంజనంతోపాటు విశేష హోమాలు జరుగనున్నాయి. 28న యాత్రదానం, కుంభ ప్రదక్షిణ, కళావాహన, ఆరాధన, బ్రహ్మఘోష, ధ్వజారోహణం, రాత్రి కల్యాణోత్సవం, తిరువీధి ఉత్సవం వైభవంగా జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

గురుకుల పాఠశాల తనిఖీ

నాయుడుపేట, ఆగస్టు 23 : గురుకుల పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉండాలని తహసీల్దారు గీతావాణి అన్నారు. నాయుడుపేట ఎల్ఏ సాగరంలోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఇటీవల గురుకుల పాఠశాలను దాదాపు 56 లక్షల రూపాయలతో మరమ్మతులు చేసిన పనులను చూశారు. తరగతి గదులను, వసతి గదులను, లైబ్రరీలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే వంటకాలు నాణ్యతతో ఉండాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దారు రాజేంద్ర, అధ్యాపకులు మల్లికార్జున్‌రావు, నాగేశ్వరరావు, విజయభాస్కర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

ఓజిలి, ఆగస్టు 23 : ఓజిలి మండలం కురుగొండ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట సీడీపీఓ ఉమామహేశ్వరి కిశోర బాలికలకు వ్యక్తిగత శుభ్రత, బాల్య వివాహాలు, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థినిలతోపాటు ప్రధానోపాధ్యాయిని శారదాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజన, కార్యకర్తలు అనుష, సుహాసిని, రాజేశ్వరి పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

సూళ్లూరుపేట, ఆగస్టు 23: తడలోని బాలుర ఉన్నత పాఠశాలకు నిప్పో పరిశ్రమ ఆధ్వర్యంలో శుక్రవారం కంప్యూటర్లను అందజేశారు. నిప్పో పరిశ్రమ ఎండీ పొట్టిపాటి ద్వారకానాథ్ రెడ్డి సౌజన్యంతో సుమారు రూ.2 లక్షల విలువ చేసే కంప్యూటర్లను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ హెచ్ఆర్ మురళి మోహన్, ఉపాధ్యాయులు చెంగయ్య పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

గూడూరు, ఆగస్టు 23: రక్తదానం ప్రాణదానంతో సమానమని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలకు లోనైన వారికి ప్రాణదానం చేసిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యశోవర్ధన్, విశ్వక్సేనారెడ్డి, కోటేశ్వరరావు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన తిరుమలకు నాని - హీరోయిన్ ప్రియాంక కూడా..



కాలినడకన వస్తున్న నాని, ప్రియాంక

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సినీ హీరో నాని శుక్రవారం కాలినడకన తిరుమలకు వచ్చారు. 'సరిపోదా శనివారం' త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో ఆ చిత్ర హీరో నాని, హీరోయిన్ ప్రియాంక రాత్రి తొమ్మిది గంటలకు అలిపిరిలో బయల్దేరి తిరుమలకు చేరుకున్నారు. వీరికి పలువురు అభిమానులు స్వాగతం పలికారు. కాగా, హీరో నాని దంపతులు, హీరోయిన్ ప్రియాంక శనివారం ఉదయం ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు.

బాలికపై అత్యాచారం

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 23: తిరుపతిలో ఓ బాలికపై అత్యాచారం ఘటనపై పోక్సో కేసు నమోదయ్యింది. వెస్ట్ ఎస్‌ఐ బాలకృష్ణ కథనం మేరకు ... తిరుపతిలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ బాలిక అవ్వ సత్యవేడులో వంటమనిషిగా గతంలో పనిచేసేది. ఆ సమయంలో ఈ బాలిక అక్కడే 7వ తరగతి చదువుకునేది. ఈ క్రమంలో సత్యవేడు మండలం కన్నవరానికి చెందిన రుషితో పరిచయం ఏర్పడింది.ప్రస్తుతం శ్రీసిటీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రుషి రెండు రోజుల క్రితం తిరుపతికి వచ్చాడు.ఆ బాలిక చదువుకునే పాఠశాల వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం అందరూ భోజనానికి వెళ్ళిన సమయం చూసి ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఎస్‌ఐ బాలకృష్ణ ముద్దాయిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు

తిరుమల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ గురువారం పరకామణి లెక్కింపులు నిర్వహించి, శుక్రవారం ఉదయం ప్రకటించింది. గురువారం 63,202 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 34,057 మంది తలనీలాలు సమర్పించారు.

పాలనలో పారదర్శకతకే గ్రామసభలు

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, డక్కిలిలో మాట్లాడుతున్న డీఎల్‌డీవో వాణి

బాలాయపల్లి,ఆగస్టు 23: పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని నిండలి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పథకం ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ ఇలాంటి సభలు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు లేకుండా జగన్మోహన్ రెడ్డి చప్పట్లు కొట్టించుకుని పోయాడన్నారు. మన ప్రభుత్వంలో డబ్బులు లేకపోయినా అనుభవపూర్వకంగా మన ముఖ్య మంత్రి పరిపాలన సాగిస్తున్నారన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ కేవీఆర్‌వీ ప్రసాద్, ఎంపీడీవో వినీల్‌కుమార్, సర్పంచ్ యల్లంటి కృష్ణయ్య, జనసేన నియోజకవర్గ కన్వీనర్ గూడూరు వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డక్కిలి : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవడంతోపాటు గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో దోహదపడతాయని డీఎల్‌డీవో వాణి అన్నారు. శుక్రవారం డక్కిలిలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ ప్రజా అవసరాలకు సంబంధించిన పనులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పనుల నిర్వహణలో అవకతవకులు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. దగ్గవోలు, చాపలపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎంపీపీ గోను రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఏపీవో లక్ష్మీనారాయణ, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

పెళ్లకూరు : మండలవ్యాప్తంగా శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేశారు. పెళ్లకూరు మండలంలో గ్రామసభలను ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో విజయవంతంగా ముగించారు. తహసీల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, ఏవో ప్రవీణ, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీషాణరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, సర్పంచులు కందమూడి శివకుమార్, నాగేంద్రప్రసాద్రెడ్డి, కేవీనాయుడు పాల్గొన్నారు.

రసాభాసగా ఓజిలి గ్రామసభ

● నీటి సమస్యపై వాగ్వాదంతో అర్ధాంతరంగా ముగిసిన సభ

ఓజిలి, ఆగస్టు 23 : ఓజిలిలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో తాగునీటి సమస్యపై ఉపసర్పంచి ముమ్మడి సుబ్బారావు, టీడీపీ నాయకుల మధ్య చోటుచేసుకున్న వివాదంతో సభ అర్ధాంతరంగా ముగిసింది. ఓజిలి చెరువు కట్టకు సమీపంలోని శివాలయం వద్ద నుంచి గ్రామంలోకి ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైను వివాదంగా మారడంతో నెలరోజులుగా దానికి మరమ్మతులు చేయక తాగునీటి సమస్య తలెత్తింది. దీనిపై గ్రామ సభలో టీడీపీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, నాయకులు మల్లిరెడ్డి, ఫ్రాంక్లిన్‌లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. ఉపసర్పంచి సుబ్బారావు కల్పించుకుని మాట్లాడటంతో టీడీపీ నాయకులు, వైసీపీ నాయకుల మధ్య వాదనలు జరిగాయి. వెంటనే గ్రామసభ ప్రత్యేకాధికారి శైలజ పరిస్థితిని ఎంపీడీఓ రజనీకాంత్‌కు తెలియజేశారు. గ్రామ సభకు హాజరైన పలువురు ఒక్కొక్కరుగా వెళ్ళిపోవడంతో గ్రామసభ అర్ధాంతరంగా ముగిసిపోయింది. ఓజిలి మండలానికి రూ.కోటి 40 లక్షలు మంజూరయ్యాయని ఎంపీడీఓ రజనీకాంత్ తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనను ఈ నిధులు వినియోగిస్తామన్నారు.

వాకాడు : మండలంలోని అన్ని పంచాయతీలలో శుక్రవారం గ్రామసభలు ఆయా పంచాయతీల టీడీపీ నాయకులు, సర్పంచులు, అధికారులతో కలసి విజయవంతం చేశారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగరాజు,టీడీపీ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి

పేదరిక నిర్మూలనకు కృషి : ఎమ్మెల్యే విజయశ్రీ

దొరవారిసత్రం, ఆగస్టు 23 : సూళ్లూరుపేట నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. దొరవారిసత్రం మండలం వెదురుపట్టులో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధికి రెండు కోట్లు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు శైలాకుమారి, ఎంపీడీవో రఘురామయ్య, ఏడీఏ అనిత, ఇతర శాఖల అధికారులతోపాటు మండల టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.



వెదురుపట్టు గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట టౌన్ : మండలంలోని 18 పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. శుక్రవారం తిమ్మాజికండ్రిగలో గ్రామసభ నిర్వహించారు. గ్రామానికి మంజూరైన రూ.10 లక్షల్లో రూ. 5లక్షలు సీసీ రోడ్లకు, రూ.5 లక్షలు డ్రైనేజీ కాలువలకు వెచ్చించే విధంగా గ్రామసభలో తీర్మానించినట్లు ఈవోపీఆర్‌డీ గోపాల్ తెలిపారు. సర్పంచ్ నల్లూరు ప్రకాష్, మాజీ సర్పంచ్‌లు లోడారి మనోహరయ్య, పిల్లేటి రమణయ్య, కార్యదర్శి కిరణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : మండల పరిధిలోని కుదిరి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ గ్రామ సభలో అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొనేందుకు మంచి అవకాశమన్నారు. అన్ని పంచాయతీల్లో నాయకులు, ప్రజలు విచ్చేసి గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులపై చర్చించుకొని ఏకగ్రీవంగా తీర్మానాలు చేసుకొన్నారు. టీడీపీ నాయకులు కె.శంకరయ్య, సుబ్రమ ణ్యం, పి.వెంకటసుబ్బయ్య, మురళిరెడ్డి, తిరుమలరావు, కృష్ణయ్య, వీరరాఘవలు తదితరులు పాల్గొన్నారు. తడ మండలంలో అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు విజయవంతంగా ముగిశాయి. ఉదయం నుంచే ఆయా గ్రామాల్లో గ్రామ సభల ద్వారా అభివృద్ధి పనుల చేసుకొనేందుకు చర్చించుకొని తీర్మాణం చేశారు.

దొరవారిసత్రం : దొరవారిసత్రం మండలంలో గ్రామ సభలు మొక్కుబడిగానిర్వహించారు. వెదురుపట్టు పంచాయతీలో మాత్రం ఎమ్మెల్యే విజయశ్రీ పాల్గొనడంతో అధికారులంతా అక్కడ పాల్గొన్నారు.

గ్రామసభలతో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే పాశిం

చిల్లకూరు, ఆగస్టు 23: గ్రామసభల ద్వారా గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. వరగలి, మోమిడి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి పనులతో గ్రామాలను అభివృద్ధి పరచడంతోపాటు కూలీలకు ఉపాధి పనులు కల్పించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారన్నారు. గ్రామాల్లో ఇంటి కొళాయి, మరుగుదొడ్లు, వీధిదీపాలు, గ్యాస్‌కనెక్షన్, మినీగోకులాలు ఏర్పాటు చేస్తామన్నారు. తీరప్రాంతాల్లో పేదలకు సిలికా భూములు లేవని, సిలికా గనుల్లో పనోళ్లుగా ఉన్నారన్నారు. అధికారులు సర్వే చేసి పేదలకు చెందిన భూములను పేదలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉచ్చురు వెంకటేశ్వర్లురెడ్డి, శంకరయ్య, సర్పంచు మాధవి, జడ్పీటీసీ శీనయ్య, ఎంపీటీసీ కోటేశ్వరరావు, ప్రవీణ్‌రెడ్డి, చిరంజీవి, మునిశేఖర్, వెంకటేశ్వర్లునాయుడు, వెంకటకృష్ణయ్య, తహసీల్దారు శ్రీనివాసులు, పలుశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

పనులకు వస్తున్నా పేర్లు తీసేశారు...

● గ్రామసభలో గందరగోళం

కోట, ఆగస్టు 23 : వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం పనులకు క్రమం తప్పకుండా వెళ్లినా తమపేర్లు తీసేశారంటూ కూలీలు చెందోడు గ్రామసభలో శుక్రవారం అధికారులకు మొరపెట్టుకున్నారు. అందుకు స్పందించిన ప్రత్యేక అధికారి జయజయరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధి పనులకు పిలుస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో చెందోడు పంచాయతీకి అవసరమైన 5 పనులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేశారు. అదేవిధంగా తిన్నెలపూడి గ్రామసభలో పంచాయతీలో వైసీపీ హయాంలో కొన్నిచోట్ల సొంత నిధులతో వీధి లైట్లు వేయించానని టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మారెడ్డి స్థానిక సర్పంచ్‌తో వాదోపవాదం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంతో తనకు తెలియకుండా నిర్ణయం తీసుకున్నారని సర్పంచ్ అడగగా అర్హులైన ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఎమ్మెల్యే సహకారంతో తీసుకున్నామని సుష్మారెడ్డి బదులివ్వడంతో సభలో గందరగోళం పరిస్థితి సద్దుమణిగింది. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ప్రత్యేక అధికారి రత్నయ్య ఆధ్వర్యంలో పంచాయతీకి సంబంధించిన 5 పనులను ఇంటర్నల్ రోడ్ల కింద గుర్తించారు. అదే విధంగా కోట సచివాలయంలో పంచాయతీ దుకాణాల వేలానికి సంబంధించి టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాదోపవాదాలు జరిగి తోపులాట దశకు చేరుకున్నాయి. తహసీల్దారు జయజయరావు జోక్యంతో గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. అదేవిధంగా మండలంలోని 21 పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి అవసరమైన పనులను గుర్తించారు. ఆయా గ్రామసభల్లో ఎంపీడీవో భవానీ, పలువురు మండలస్థాయి అధికారులు ఉన్నారు.



గత ప్రభుత్వంలో ఉపాధి పనులకు వెళ్లినా పేర్లు తీసేశారంటూ చెందోడు గ్రామసభలో అధికారులకు విన్నవించుకుంటున్న గ్రామస్తులు

సబ్‌జూనియర్ టెన్నికాయిట్ జిల్లా జట్టు ఎంపిక

గూడూరు అర్బన్, ఆగస్టు 23: స్థానిక ఏపీ రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్ జట్లును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా టెన్నికాయిట్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్యామ్‌సుందర్‌రావు మాట్లాడుతూ సబ్‌జూనియర్ బాలబాలికల విభాగంలో జిల్లాజట్టును ఎంపిక చేశారన్నారు. ఎంపికైన జట్టు సభ్యులకు కోచ్‌లచే శిక్షణ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా రాణించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, భాస్కర్, మల్లికార్జున, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

శిశువును తిరుపతి శిశు గృహానికి తరలింపు



సీడీపీవోకి శిశువును అప్పగిస్తున్న వైద్యులు

నాయుడుపేట టౌన్, ఆగస్టు 23 : తిమ్మాజికండ్రిగ- జోశ్యులవారికండ్రిగ మార్గ మధ్యలో గురువారం రోడ్డుపై వదిలేసిన పురిటి శిశువుని నాయుడుపేట సామాజిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స చేయడంతో ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు డాక్టర్ మోహన్‌సాయి, రూప, డాక్టర్ సాయిప్రియ తెలిపారు. శిశువును సీడీపీవో ఉమామహేశ్వరికి శుక్రవారం అప్పగించారు. శిశువును తిరుపతి శిశు గృహానికి తరలిస్తున్నట్లు సీడీపీవో తెలిపారు.

మద్యం బాటిళ్ల ధ్వంసం

సూళ్లూరుపేట, ఆగస్టు 23: సూళ్లూరుపేట, వాకాడు పరిధిలో ఎన్నికల సమయంలో పట్టుబడిన మద్యం బాటిళ్లను శుక్రవారం సెబ్ అధికారులు ధ్వంసం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెబ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రమేష్ ఆధ్వర్యంలో మాంబట్టు పారిశ్రామిక వాడలోని ఖాళీ ప్రదేశంలో దాదాపు 14,201 మద్యం బాటిళ్లను జేసీబీ సాయంతో ధ్వంసం చేసి పూడ్చినట్లు సెబ్ అధికారులు తెలిపారు. వీటి విలువ రూ.20 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట, వాకాడు సెబ్ సీఐలు సోమయ్య, శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చిల్లమానుచేను పాఠశాలలో అంతరిక్ష దినోత్సవం



ఓజిలి, ఆగస్టు 23 : ఓజిలి మండలం చిల్లమానుచేను ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం జరిగింది. విద్యార్థులు అంతరిక్షంపై వివిధ నమూనాలు తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

మంత్రి లోకేశ్ చొరవతో విద్యార్థికి ర్యాంకు కార్డు


మంత్రి లోకేశ్‌తో పవన్ కల్యాణ్

ఏర్పేడు, ఆగస్టు 23: మంత్రి నారా లోకేశ్ చొరవతో ఓ పేద విద్యార్థికి ర్యాంకు కార్డు అందింది. ఏర్పేడు మండలం ఇసుకతాగేలికి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన మునిరెడ్డి, రాణి దంపతుల కుమారుడు పవన్ కల్యాణ్ శ్రీకాళహస్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. ఈఏపీసెట్ రాసి 45,999 ర్యాంకు సాధించాడు. అయితే కాకినాడ జేఎన్‌టీయూ కళాశాల ఆ విద్యార్థికి ర్యాంకు కార్డు పంపలేదు. దీంతో ఈ ఏడాది విద్యా సంవత్సరం నష్టపోతానని ఆ విద్యార్థి ఆందోళన చెందుతుండడంతో ఆంధ్రజ్యోతి దినపత్రికలో వార్త ప్రచురితం అయింది. ఈ విషయం మంత్రి నారా లోకేశ్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి విద్యార్థికి ర్యాంకు కార్డు అందేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థి పవన్ కల్యాణ్ శుక్రవారం మంత్రి లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువుల కోసం ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని మంత్రి ఆ విద్యార్థికి భరోసా ఇచ్చారు.

వైసీపీ పాలనలో అవినీతిపై విచారణ చేపట్టండి


అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రేణిగుంట, ఆగస్టు 23: వైసీపీ పాలనలో పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అధికారులకు గ్రామసభలో వినతిపత్రం అందజేశారు. శుక్రవారం రేణిగుంట మండల వ్యాప్తంగా 19 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. రేణిగుంట పంచాయతీలో గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కూటమి, కాంగ్రెస్, సీపీఎం నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు నగేశం, ఈవోపీఆర్డీ వెంకటరత్నమ్మ, ఏపీవో జ్యోతి, నాయకులుమునీర్, నగరం భాస్కర్, రావణ, ఎంజీరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం


పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న వినుత దంపతులు

రేణిగుంట, ఆగస్టు 23: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. అన్నమయ్య జిల్లా కోడూరు నియోజకవర్గంలోని మైసూరావారిపల్లిలో జరిగే గ్రామసభలో పాల్గొనేందుకు ఉపముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. రోడ్డు మార్గాన మైసూరావారిపల్లికు వెళ్లి గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్లారు. ఉపముఖ్యమంత్రికి తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, జేసీ శుభం బన్సల్, ఎస్పీ సుబ్బారాయుడు, ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, ఎస్‌డీసీ చంద్రశేఖర్, డీఎఫ్‌వో సతీష్‌రెడ్డి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, శ్రీకాళహస్తి జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత, తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

మద్యం దుకాణాల్లో సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించండి

రేణిగుంట, ఆగస్టు 23: రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం విమానాశ్రయం నుంచి కోడూరుకు రోడ్డు మార్గాన వెళుతున్న ఉపముఖ్యమంత్రి కరకంబాడి పంచాయతీ పరిధిలోని కట్టపుట్లాలమ్మ దేవాలయం వద్ద భారీ ఎత్తున ప్రజలు గుమికూడి ఉండటాన్ని గమనించి కాన్వాయ్‌ను ఆపి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. తిరుపతి శెట్టిపల్లి, చైతన్యపురం భూనిర్వాసితులు, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది వినతిపత్రం అందజేశారు.

భూకబ్జాదారులపై కేసు నమోదు చేయండి

ఏర్పేడు, ఆగస్టు 23: ఏర్పేడు మండలం ముసలిపేడులో ఎస్టీల భూములను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసిన వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని శ్రీకాళహస్తి సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన బాధితులతో కలిసి ఎస్టీల భూములను పరిశీలించారు. వారి వద్ద ఉన్న రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీలు మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై వైసీపీ నేతలు వారి బంధువుల పేరిట ఆన్‌లైన్‌లో మార్పు చేయడం దారుణమన్నారు. భూకబ్జాదారులపై రెవెన్యూ అధికారులు ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

శ్రీకాళహస్తి, ఆగస్టు 23: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా వేసిన అక్రమ లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేయవద్దని కమిషనర్ రమేష్‌బాబు సూచించారు. అక్రమ లేఅవుట్లలో స్థలాల రిజిస్ట్రేషన్ నిలిపివేస్తున్నట్లు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో ఎలాంటి కనీస అనుమతులు లేకుండా పెద్దసంఖ్యలో అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. అక్రమ లేఅవుట్లలో నిర్మాణాలకు పురపాలక సంఘం నుంచి అనుమతులు లభించవని, మౌలిక వసతులైన రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు కల్పించడం జరగదన్నారు. అక్రమ లేఅవుట్లలో ప్రభుత్వ భూములు కూడా కలసి ఉండవచ్చని, భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పురపాలక సంఘ కార్యాలయంలో అక్రమ లేఅవుట్ల సర్వే నెంబర్లు నోటీసు బోర్డులో ప్రచురిస్తామన్నారు.

28న ముక్కంటి హుండీ లెక్కింపు

శ్రీకాళహస్తి, ఆగస్టు 23: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈనెల 28వ తేదీ బుధవారం హుండీ లెక్కించనున్నట్లు ఈవో ఎస్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద హుండీల ఆదాయాన్ని గురుదక్షిణామూర్తి సన్నిధిలో లెక్కించనున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది విధిగా ఈ హుండీ లెక్కింపులో పాల్గొనాలని సూచించారు.

శాస్త్రోక్తంగా చండీ హోమం

వరదయ్యపాళెం, ఆగస్టు 23: వరదయ్యపాళెంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం లోక కల్యాణం కోసం చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొప్పల తిలక్ దంపతులు వ్యవహరించారు. సాయంత్రం మహిళలు సామూహిక పొంగళ్లను పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా జరిగిన కుంకుమార్చన, సహస్రనామార్చ, అభిషేక పూజల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

రసాభాసగా చెరివి గ్రామసభ


సెక్రటరీని ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ రామయ్య

సత్యవేడు, ఆగస్టు 23: మండలంలోని చెరివి పంచాయతీలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. వైసీపీ ఎంపీటీసీ రామయ్య గ్రామసభ నిర్వహణపై తనకు, వార్డు సభ్యులకు నోటీసు ఇవ్వకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పంచాయతీ సెక్రటరీ ప్రకాష్‌పై విరుచుకుపడ్డారు. గ్రామసభ నిర్వహణపై తాను గ్రామంలో ఉదయం దండోరా వేయించి, ప్రజలకు తెలియజేశానని సెక్రటరీ వివరించారు. అయినా సంతృప్తి చెందని రామయ్య గ్రామసభను రద్దు చేయాలని సెక్రటరీ చేత మినిట్స్‌ను రాయించారు. అయితే ఎంపీటీసీ రామయ్య గ్రామసభను అడ్డుకున్న తీరుపై అదే పంచాయతీకి చెందిన టీడీపీ నాయకుడు త్యాగరాజు, పలువురు గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడేలా నిర్వహిస్తున్న గ్రామసభను ఎంపీటీసీ అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అనంతరం సాయంత్రం సర్పంచు రత్నమ్మ ఆధ్వర్యంలో గ్రామసభను తిరిగి నిర్వహించి పనులను గుర్తించి, ఆన్‌లైన్‌లో పొందుపరచినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు.

ఆంధ్రకేసరికి పుష్పాంజలి

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 23: ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటీష్ తూపాకీలకు ఎదురొడ్డి నిలిచిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంఈవో రవీంద్రనాథ్ పుష్పాంజలి ఘటించారు. ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నారాయణవనం, ఆగస్టు 23: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం నారాయణవనంలో సర్పంచు శారదమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని అన్నారు. గ్రామసభల్లో తీర్మానం చేసిన పనుల ప్రతిపాదనలను కలెక్టర్‌కు పంపి అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీసిటీని సందర్శించి 16 కంపెనీలకు శంకుస్థాపన చేసి వేలాదిమంది యువతకు ఉపాధి మార్గాన్ని చూపారన్నారు. అంతకుముందు మండలంలోని భీముని చెరువు రోడ్డులో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సర్పంచు మురుగేషన్‌తో కలిసి కలెక్టర్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కరన్, ఆర్డీ ఏకాంబరం, భక్తవత్సలం, గోవిందస్వామి, శివ, మధి, రవి, వాసు, బాబు, షణ్ముగం, వాసుదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలకు అనూహ్య స్పందన


సత్యవేడు గ్రామసభలో మాట్లాడుతన్న పీఆర్ఎస్ఈ శంకర్‌నారాయణ

శ్రీకాళహస్తి, ఆగస్టు 23: కూటమి ప్రభుత్వం శుక్రవారం నిర్వహించిన గ్రామసభలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు గ్రామసభలకు తరలివెళ్లారు. గ్రామాల్లో తిష్టవేసుకున్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల పరిధిలో షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన అధికారులు గ్రామసభలను సకాలంలో ప్రారంభించారు. ముందుగానే సచివాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఐదేళ్ల తరువాత ప్రజా సమస్యలను చర్చించే వేదిక ఏర్పాటు కావడంతో జనం సంతోషం వ్యక్తం చేశారు. తొట్టంబేడు మండలం బసవయ్యపాళెంలో శుక్రవారం ఉదయం 11గంటలకు ఎంఈవో భారతి ఆధ్వర్యంలో గ్రామ సభ ప్రారంభమైంది. వైసీపీ సర్పంచు నాగమణి పాల్గొని గ్రామసభ నిర్వహణను ప్రశంసించారు. గ్రామస్తుల అభిప్రాయాలను సభలో చర్చించారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను ప్రతిపాదించారు.

ఏర్పేడు: గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు ఏర్పేడులో పంచాయతీలో గ్రామసభ జరిగింది. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివయ్య, శ్రీకాళ హస్తి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: మండలంలోని 28 పంచాయతీల్లో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆయా పంచాయతీల సెక్రటరీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామాల్లో అవసరమైన ఉపాధి హామీ పనులను గుర్తించుట, అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. సత్యవేడు గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించ డానికే గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఎస్ఈ శంకర్‌నారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు, పంటకాలువల్లో పూడికతీత, గొర్రెలు, కోళ్ల పెంపకాలకు షెడ్ల నిర్మాణాలు, పాఠశాలల ప్రహరీ తదితర పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మునిరవికుమార్, సర్పంచు మంజుల, టీడీపీ మండలాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో వ్యవసాయ పనులకు ప్రాధాన్యం

వరదయ్యపాళెం, ఆగస్టు 23: ఉపాధి పథకం కింద వందశాతం రాయితీపై పండ్ల తోటలు, గడ్డి పెంపకం వంటి వ్యవసాయ పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చిన్నయ్య కోరారు. శుక్రవారం వరదయ్యపాళెంలో సర్పంచు జ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభను ఆయన సందర్శించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పవన్‌కుమార్, చంద్రబాబు, మహేష్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి.

గ్రామసభలో తీర్మానించిన పనులకే ప్రాధాన్యం

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 23: గ్రామసభలో తిర్మానించిన పనులకే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో సాయిలహరి తెలిపారు. మండలంలోని 28 పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. కారణి గ్రామసభలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీలో సమస్యలను పరిష్కరించండి

వరదయ్యపాళెం, ఆగస్టు 23: మండలంలోని పాండూరు పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ నాయకులు కోరారు. పాడూరులో శుక్రవారం జరిగిన గ్రామసభలో వారు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ముట్టంగి కాలనీకి తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలని, వెంకటేశ్వర ఎస్టీ కాలనీకి శ్మశానం, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మురళి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించండి

కేవీబీపురం, ఆగస్టు23: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి స్థానికులు సహకరించాలని ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. శుక్రవారం మండలంలోని 39పంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. సిమెంటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, శ్మశాన వాటికలకు దారి, అంగన్వాడీల పునర్నిర్మాణం, మరుగుదొడ్లు, ఉపాధి ద్వారా పంట కాలువల తవ్వకం, పొరంపండ్లు, పశువుల షెడ్లు, గొర్రెల షెడ్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం తదితర పనులపై తీర్మానాలు చేశారు.

సీఐ బాధ్యతల స్వీకారం

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 23: బుచ్చినాయుడుకండ్రిగ సీఐగా తియ్యయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో కేసుల దర్యాప్తు వేగవంతం చేస్తామన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీకాళహస్తి బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి తొట్టంబేడు మండలం, ఈదులగుంట గ్రామం, ఇం.నెం. 6-4లో యుండు అనిపాకుల మధు బాబు గారి భార్య అనిపాకుల మనోహరి గారికి చెందినదనియు సదరు ఆస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని సదరు మనోహరి గారి కుమారుడు ఏ.చంద్రశేఖర్ గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, దార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినము లలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు : తిరుపతి డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి సబ్ డిస్ట్రిక్ట్, తొట్టంబేడు మండలం, పెద్దకన్నలి గ్రామ లెక్క దాఖలా సర్వే నెం.232/4 పుంజ పూరా ఎ.0.63 సెం.లలో వేసియుండు ప్లాట్లలో ప్లాటు నెం.90 గల ఖాళీ స్థలమునకు హద్దులు :- తూర్పు : ఇతరుల భూమి, దక్షిణం : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాటు నెం.89 గల స్థలం, ఉత్తరం : ఇతరుల భూమి. ఈ హద్దులలోని తూర్పు నుండి పడమరకు ఉత్తర పార్శం 22 అ.లు మార్పు 6.70 మీ.లు, తూర్పు నుండి పడమరకు : దక్షిణ పార్శం : 22అ.లు మార్పు 6.70మీ.లు ఉత్తరం నుండి దక్షిణమునకు తూర్పు పార్శం : 46అ.లు మార్పు 14.02 మీ.లు ఉత్తరం నుండి దక్షిణమునకు పడమర పార్శం: 50అ.లు మార్పు 15.24మీ.లు వెరశి 1056 చ.అ.లు మార్పు 117.33 చ.గ.లు మార్పు 98.09 చ.మీ.లు గల ఖాళీ స్థలం మాత్రం. ఈ ఆస్తి పెద్దకన్నలి గ్రామ పంచాయితీ పరిధిలోనిది.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ.,బి.ఎల్., అడ్వకేట్, డో.నెం.8-114/2 రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి. సెల్ : 94402 02564

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీకాళహస్తి బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి శ్రీకాళహస్తి మండలం, పానగల్లు విశాలక్ష్మి నగర్‌లో యుండు లేట్ షేక్ మీర్జావల్లి కుమారుడు షేక్ మౌలాలి గారికి చెందినదనియు సదరు ఆస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని సదరు షేక్ మౌలాలి గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, దార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు : తిరుపతి డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి సబ్ డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలం, పానగల్లు గ్రామ లెక్క దాఖలా పెంకులపాడు గ్రామం సర్వే నెం 166/12లో డోరు నెం 5-128రు అసెస్మెంటు నెం.123రు గల ఇల్లు స్థలమునకు హద్దులు: తూర్పు : కె.కుమార్ గారి ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : లేన్ & బెంపుల్, దక్షిణం : శ్రీనివాసులు గారి ఖాళీ స్థలము ఈ మధ్య కొలతలు వివరం: తూర్పు పడమర : 37 అ.లు మార్పు 11.27 మీ.లు, ఉత్తరం దక్షిణం : 28 అ.లు మార్పు 8.53 మీ.లు, వెరశి 1036చ.అ.లు మార్పు 115.11 చ.గ.లు మార్పు 96.23 చ.మీ.లు విస్తీర్ణం కలిగిన స్థలమున్ను, సదరు స్థలములో కట్టియుండు (తూ.ప.-అ.31లు, ఉ.ద.-అ23లు) వెరశి 713 చ.అ.లు గల ఆర్‌సిసి స్లాబ్ మిద్దె ఇల్లున్నూ ఇందుకు అమర్చియుండు తలుపులు ద్వారబంధరములు వాస్తువాల్తీ, కరెంటు సర్వీసుతో సహా ఈ ఆస్తి నారాయణపురం గ్రామ పంచాయితీ పరిధిలో కలదు.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ.,బి.ఎల్., అడ్వకేట్, డో.నెం.8-114/2 రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి. సెల్ : 94402 02564

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
PULICHERLA RAMANAVANI W/o GANGULAKURTHI CHAKRAPANI Residing at 9-23,Sai Kalyan Layouts,Srinivasa Mangapuram Rd.,Kalur,Tirupati Rural Dist.A.P.-517505. Changed my name as PULICHARLA RAMANAVANI.
AJT - 10760

CHANGE OF NAME
I, Velugu Bantla Thatha Narayana murthy S/o Velugu Bantla Venkateswarlu Residing At D.No:61(1) 054, Sarada Nagar, Near Lap School, Chillakur (P&m) - 524101, Tirupati Dist, A.p. Hence I State That My Name Has Been Changed From Velugu Bantla Thatha Naraya Namurthy (My Old Name) To Velugubantla TATA NARAYANAMURTHY (My New Name).
AJT - 4220

WANTED ACCOUNTS ASSISTS
B.Com/M.Com graduates with Tally & MS Offie to work at Auditor's office,Chittoor- M.Keasavulu Naidu, Auditor, Chittoor Cell:9440737757
AJT - 4477

PLOT FOR SALE
★ CRDA approved Chodavaram, Vijayawada gated layout Plots, 15 minutes from Benz Circle beautiful location between Krishna River & KEB Canal. M-9948099840, 9866602266 AJH-98269

TO-LET
★ తిరుపతి, మంగళం రోడ్‌లో RTO ఆఫీసు దగ్గరలో, విష్ణు హోమ్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.104, 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్, రస్ట్ ఫేసింగ్. Ph: 8142084239 AJH-529

CHANGE OF NAME
I, Mucheli Karunakar (Old Name) S/o Mucheli Krishna Reddy R/o D. No. 3-20, Athuru Village & Post, Renigunta Mandal, Tirupati Dt. AP Have Changed My Name To Mucheli Karunakar Reddy
AJT - 4222

WANTED
శ్రీ వెంకటశివ ఫుట్‌వేర్, తీర్థకట్టవీధి, తిరుపతి నందు పనిచేయుటకు అనుభవం గల వారికి (జీతం 12 వేలు), కొత్తవారికి (జీతం 9 వేలు), ఆసక్తిగల వారు సంప్ర. : 83412 36954, 93462 50782
AJT - 4218

ఫ్లాట్స్ అమ్మబడును
రూ.1,99,000/-లకే టీటీడీ వెంకటేశ్వర స్వామి గుడి, అప్పలాయగుంట దగ్గర/ పాపానాయుడు పేట ప్రపంచ ప్రసిద్ధి చెందిన శివుని గుడి దగ్గర 20 అ॥ల ఫ్లాట్ నీరు, విద్యుత్ సదుపాయాలతో అమ్మ బడును. సం.ప్ర. సెల్: 83090 97277
AJT-187385

WANTED SUPUERVISOR
గంగ గణపతి స్టీల్స్ & సిమెంట్ నందు పనిచేయుటకు Supervisor కావలెను. Salary : 15,000/-, Timings : 8.00 A.M. to 8.00 P.M., One Hour Lunch Break, Sunday Holiday. Cont. : 94947 48471
AJT - 4212

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(లైసెన్సు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డ్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 198059

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073 AJH-16356

CHANGE OF NAME
I, SHAIK MOHAMMAD IMDADULLA , (Old Name), R/o D.No. 5-1-G-64, Saidapeta, Madanapalle, Annamayya Dist., A.P., India, have changed my name as SHAIK IMDADULLAH, (New Name)
AJT - 4221

CHANGE OF NAME
I, PALEPU SUDHEER KUMAR REDDY S/o PALEPU RAJAGOPAL REDDY Residing at KOTA (V&P), KOTA (M) - 524411, TIRUPATI Dist., A.P. Hence I state That My Name has been Changed from PALEPU VENKATA SUDHEER KUMAR REDDY (My Old Name) To PALEPU SUDHEER KUMAR REDDY (My New Name).
AJT - 4219

LEASE / RENT
తిరుపతి పెద్దకాపు లే అవుట్ నందు సుమారు 3700 చ.అ. గల భవనం గోడౌన్/కమర్షియల్ ఉపయోగములకు వీలుగా అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సంప్ర. : 94908 44434, 63018 00764
AJT - 4216

REALESTATE
తిరుపతి ప్రతి ఏరియాలో మీకు ఓపెన్ ప్లాట్స్, ల్యాండ్స్ కమర్షియల్ ప్లాట్స్ కేసీ ఇవ్వబడును & మీ ప్లాట్స్ అమ్మించబడును. కొండవాడ, వెర్లేపల్లి, మల్లంగుంట, తనపల్లి, తిరువాహూరు, రేణిగుంట ఎయిర్‌పోర్టు, మంగళం : 81796 68069
AJT - 4204

మధువర్షిణి మ్యారేజెస్
■ గత 21 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ, 2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న అగ్రగామి సంస్థ. సంప్ర॥ తోట రవినాయుడు, మధువర్షిణి మ్యారేజెస్, ఒంగోలు. సెల్ : 93921 92193
AJO-200058

ఆరుణోదయ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, బాత్ రూమ్స్, స్లాబ్, టెర్రస్, సైడ్‌వాల్స్, ట్యాంక్ లీకేజీలను క్వాలిటీ కెమికల్స్‌తో అనుభవం గల వర్కర్స్‌తో టెక్నికల్‌గా 8 సం.ల గ్యారంటీతో చేయబడును. Ph: 9642959455 AJH-528

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పుత్తూరు వార్తలు

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

పుత్తూరు టౌన్, ఆగస్టు 23: పట్టణంలోని కోర్టులో వచ్చే నెల 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. న్యాయవాదులు పురుషోత్తం, మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

పుత్తూరు, ఆగస్టు 23: పుత్తూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గత ఏడాది పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులు రుగ్మాష్, దినేష్, మోహన్‌ను ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం నగదు, అవార్డులతో సన్మానించారు.

కుంభాభిషేక ఉత్సవంలో భానుప్రకాష్

వడమాలపేట, ఆగస్టు 23: వడమాలపేటలోని కావలి వీధిలోని శ్రీకృష్ణ ఆలయ కుంభాభిషేక ఉత్సవంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారని నిర్వాహకులు ఎన్ఆర్ఐలు చమర్తిరాజు, శిరీష దంపతులను అభినందించారు. కాగా, సాయంత్రం శ్రీకృష్ణ శాంతి కల్యాణం నిర్వహించారు. రాత్రి రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో అలంకరింపజేసి గ్రామంలో ఊరేగించారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: జేడీ

పుత్తూరు టౌన్, ఆగస్టు 23: మామిడి, ఉద్యానవన రైతులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ, జేడీ దశరథరామిరెడ్డి కోరారు. శుక్రవారం పుత్తూరు మండలం తడుకు పంచాయతీలో సర్పంచు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రైతులకు చేయూత నిచ్చేందుకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ పథకం ద్వారా మామిడి రైతులు గట్లు వేసుకోవడం, నీటి కుంటలు తవ్వుకోవడం, మొక్కలు పెంచుకోవడం వంటి పనుల మంజూరు, వ్యవసాయానికి ఉపయోగపడే యంత్ర పరికరాలు రాయితీతో అందజేస్తుందని తెలిపారు.

క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే గ్రామసభల లక్ష్యం

ఎమ్మెల్యే భానుప్రకాష్


వడమాలపేట గ్రామసభలో మాట్లాడుతున్న భానుప్రకాష్

వడమాలపేట, ఆగస్టు 23: క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిన్నట్లు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చెప్పారు. శుక్రవారం వడమాలపేట గ్రామసభలో ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు గ్రామసభల ద్వారానే పరిష్కారం చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. గుంట అభివృద్ధి చేయాలని, ఓవర్ హెడ్‌ట్యాంకు నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. అన్ని సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తానని చెప్పారు. గ్రామసభలో ఎంపీపీ విజయలక్ష్మి, తహసీల్దార్ జరీనా, పంచాయతీ కార్యదర్శి శ్రీలేఖ, టీడీపీ నేతలు ధనంజయులు నాయుడు, మురళీధర్‌రెడ్డి, ముని తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: మండల పరిధిలోని గోపాల కృష్ణాపురంలో గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ ఇకపై తమ పనులు కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన పనిలేదని, మీ సమస్యల పరిష్కరించేందుకు అధికారులే గ్రామసభలో వచ్చారని చెప్పారు. గ్రామస్తులకు ఏదైన సమస్య ఉన్నట్లయితే వెంటనే తనకు చెప్పాలని, దానికి సంబంధించి పరిష్కార మార్గాలు చూపుతామని తెలిపారు. గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ కాలువలు, తాగునీరు, శ్మశాన వాటికలు సమస్యలు ఉంటే చెప్పాలని కోరారు.

ఉద్వేగాలను విద్యార్థులు అదుపులో వుంచుకోవాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

పుత్తూరు, ఆగస్టు 23: యుక్త వయసులో విద్యార్థుల్లో చెలరేగే ఉద్వేగాలను అదుపులో వుంచుకోగలిగితే లక్ష్యాలను సాధించుకోవచ్చని ప్రముఖ సైకాలజిస్ట్ ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి అన్నారు. పుత్తూరు ప్రభుత్వ ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ నిర్మాణం - లక్ష్యసాధన అంశం మీద విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ దశ విద్యార్థులకు జీవితాలను మలుపు తిప్పే సమయమన్నారు. ఉన్నత లక్ష్యాలు వున్నప్పటికీ సహవాస దోషం, వ్యక్తిత్వ లోపాలతో దారి తప్పుతుంటారని, అపరిపక్వ ప్రేమలతో హింసాత్మక ప్రవృత్తి తలెత్తే ప్రమాదం వుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కల్పించాలి: సీఐటీయూ



ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

పుత్తూరు టౌన్, ఆగస్టు 23: పరిశ్రమల్లో కార్మికులకు భద్రత, రక్షణ కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం ఫార్మా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యానికి 18 మంది కార్మికులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పురుషోత్తం, యాసిన్ భాష, రమేష్, కృష్ణమూర్తి, సుబ్రమణ్యం, రమేష్, హరిచంద్ర, మణి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.